# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 18 డిసెంబర్ 2024

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

చిన్నమండెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్నందున ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చే సమస్యలలో 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తహసిల్దార్ కార్యాలయాలలోని వీఆర్వోల నుంచి తహసిల్దార్ వరకు గ్రామాలలో పర్యటించి భూ సమస్యలపై ఆరా తీయాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు జిల్లా అధికారులకు తెలియజేసి పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను మంత్రివర్యులు స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేయడం జరిగింది.

## గణతంత్ర దినోత్సవం వేడుకలకు రాజంపేట డిగ్రీ విద్యార్థి

రాజంపేట అర్బన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



దేశ రాజధాని ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.కామ్. (జనరల్) చివరి సంవత్సరం చదువుతున్న గద్దల పవన్ ఎంపికయ్యాడని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ తెలిపారు. ప్రస్తుతం సికింద్రాబాద్ లోని యన్.సి.సి. ట్రైనింగ్ కాంప్‌లో ఈ విద్యార్థి శిక్షణలో ఉన్నట్టు తెలిపారు. ఈనెల 20వ తేదీ ఢిల్లీ కి వెళ్ళనున్నాడు. అనంతరం జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన నున్నాడు. తమ కళాశాల విద్యార్థి ఆర్.డి. సి. కి ఎంపికవడం పట్ల ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో స్థానం కోసం ఎంతో మంది విద్యార్థులు ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఆర్.డి. క్యాంప్ లో పాల్గొనడం వలన విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి ఉంటారు. ఈ నేపథ్యంలో కడప యన్.సి.సి జోన్ పరిధిలో రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణమని ప్రిన్సిపాల్, సి.టి.ఒ. నరేష్ బెహెరా పేర్కొన్నారు. ఈ విద్యార్థి ఆర్.డి.కి ఎంపిక కావడానికి కళాశాల పి.డి. మాజీ యన్.సి.సి. అధికారి మేజర్ సి.విజయ భాస్కర్ కృషి ఎంతో కృషి చేశారని తెలిపారు.

## షటిల్ రైలు సర్వీసులు కావాలి..!

- ప్రయాణీకుల వినతి
- చిన్నపాటి సమస్యలు పరిష్కరించుకోలేని దుస్థితి
- రైల్వేపరంగా దశాబ్దాలుగా వెనుకబాటే




**రాజంపేట పార్లమెంటు స్థానంలో పార్లమెంటు సభ్యులు వరుసగా గెలుస్తూనే ఉంటారు..ఒకటికి ఆరుమార్లు గెలిచిన వారున్నారు.. హాట్రిక్ విజయాలు సాధించిన వారు అనేకమంది.. కేంద్రంలో మంత్రి పదవులూ సాధించారు.. అయినా రైల్వేపరంగా వెనుకబాటే.. ఇచ్చిన హామీలకే దిక్కుండదు.. ఈ పార్లమెంటు పరిధిలోకి వచ్చే రేణిగుంట-గుంతకల్ రైలుమార్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే.. ఇక దశాబ్దాలుగా పార్లమెంటు సభ్యులు ఒరగబెట్టింది ఏమీ లేదు.. కనీసం జిల్లాలోని ప్రయాణీకులు అడుగుతున్న షటిల్ రైలు సర్వీసులపైన ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..**

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త )

రైల్వేశాఖకు మంచి ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నప్పటికి అన్నమయ్య జిల్లా మీదుగా వెళుతున్న రేణిగుంట-గుంతకల్ రైలుమార్గంలో దశాబ్దాలుగా కొత్త రైళ్ల రాక అందని ద్రాక్షపండులా మారుతోంది. దీంతో ప్రయాణీకులు అధికశాతం రైలు ప్రయాణాలకు స్వస్తిపలికి రోడ్డు మార్గం పట్టారు. రాజంపేట పార్లమెంటు స్థానం హేమా హేమీలు ఎన్నికై పార్లమెంటులో అడుగుపెట్టి ఉన్నారు. కొంతమంది అయితే కేంద్రమంత్రి పదవులతో పాటు కేంద్రంలో కీలకమైన పదవులు అనుభవించిన వారున్నారు. మరి రేణిగుంట-గుంతకల్ రైలుమార్గంలో కొత్త రైళ్లను ప్రక్కనుంచితే కనీసం జిల్లాలోని ప్రయాణీకుల సౌకర్యార్థం షటిల్ రైలు సర్వీసులనైనా సాధించడంలో విఫలమవ్వడం దురదృష్టకరం. దీంతో జిల్లా మీదుగా ఉన్న రేణిగుంట-గుంతకల్ రైలుమార్గంలో రైళ్ల సంఖ్య తక్కువై రైళ్లల్లో ప్రయాణించే వారి శాతం తక్కువవుతుంది. ఆదాయపరంగానే కాకుండా..లోక్‌సభ సభ్యులతో పాటు రాజ్యసభ సభ్యులున్నా రైల్వేపరంగా దశాబ్దాలుగా వెనుకబడిపోవడానికి కారణాలు ఏమిటి? అంటే పార్లమెంటు సభ్యుల నిర్లక్షధోరణికి తోడు ఇక్కడి ప్రజలు శాసనసభ్యులు పనితీరును లెక్కలోకి తీసుకున్నట్టుగా పార్లమెంటు సభ్యుల పనితీరును లెక్కలోకి తీసుకోకపోవడం కారణాలుగా సుస్పష్టంగా తెలుస్తుంది. అందువల్లే ఇక్కడ ఎంపికయ్యే పార్లమెంటు సభ్యులు నియోజకవర్గ కేంద్రాలకు సైతం ఆయిదేళ్ల పదవీకాలంలో ఏమీ చేయకపోయినా వారినే వరుసగా గెలిపిస్తూ వస్తుంటారు. చిన్న చిన్న రైల్వే సమస్యలు, రైల్వేపరంగా సౌకర్యాలు కల్పించుకోవడంలో కూడా ఇక్కడి పార్లమెంటు సభ్యులు ఆశించిన రీతిలో సఫలీకృతులు కాలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో రైల్వేపరంగా వెనుకబడిన ప్రాంతం ఏది అని వెతికితే రాయలసీమలో మరీ ముఖ్యంగా రేణిగుంట-గుంతకల్ రైలుమార్గమే ముందు వరుసలో ఉంటుందంటే అతిశయోక్తి కాదు. ఈ మార్గం 80శాతం ఉమ్మడి కడపజిల్లాలోనే ఉంది. రాష్ట్రంలో ఏ ప్రాంతాన్ని తీసుకున్నా గత 40 సంవత్సరాల కాలంలో కొత్త రైళ్లు ఆడపా తడపా వస్తూనే ఉన్నా, ఈ మార్గంలో ఉన్న రైళ్లు, ఉన్న స్టాపింగ్ వసతి కూడా రద్దవ్వడం జరిగింది. నందలూరు-రేణిగుంట, నందలూరు-ఎర్రగుంట్లలకు షటిల్ రైలు సర్వీసులు నడిపేందుకు అన్ని రకాల వసతులు జిల్లాలో ఉన్నాయి. నందలూరులో షటిల్ రైలు సర్వీసుల మరమత్తులకు అవసరమైన లోకోషెడ్ వసతిని కూడా అభివృద్ధిపరచవచ్చు. తద్వారా దశాబ్దాలుగా నందలూరు ప్రాంతంలో లోకోషెడ్ కోసం అక్కడి ప్రజలు చేస్తున్న ఆందోళనలకు ఫుల్‌స్టాప్ పెట్టినట్లవుతుంది. ఈ మార్గంలో షటిల్ రైలు సర్వీసుల కోసం చర్యలు తీసుకున్నామని గతంలో కేంద్ర మంత్రులుగా పనిచేసిన ఇక్కడి పార్లమెంటు సభ్యులు చెప్పి దశాబ్దాలు గడుస్తుందే తప్ప ఫలితం శూన్యం. ఏండ్లు గచిచిపోతున్నా ఇందుకనుగుణంగా రైల్వేపరంగా ఏలాంటి పురోభివృద్ధి కానరావడం లేదు. షటిల్ షర్వీసులు ఏర్పాటు ఎప్పుడు జరుగుతుందన్నది ప్రక్కనుంచితే మంబాయికెళ్ళే ప్రయాణీకులతో పాటు నిమ్మ పంటను కూడా రవాణా చేసేందుకు రైతులకు ఎంతో అనుకూలంగా ఉన్న జనతా ఎక్స్‌ప్రెస్ రైలును ఈ ప్రాంతంలో రద్దు చేశారు. నిమ్మ పంటను రవాణా చేసేందుకు దశాబ్దాలుగా రైల్వే పరంగా వసతిని సమకూర్చమని రైతులు చేస్తున్న విజ్ఞప్తి చెవిటివాని ముందు శంఖం ఊదిన చందంగా మారతోంది తప్పితే ఎలాంటి ప్రయోజనం కానరావడం లేదు. దీంతో నాలుగా దశాబ్దాలుగా నిమ్మ రైతులు తమ పంటలను రవాణా చేసుకునేందుకు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కావు. కొన్ని రైళ్లకైతే పార్లమెంటు కేంద్రమైన రాజంపేటలో ఇప్పటికి స్టాపింగ్ వసతి లేదు. ప్రస్తుతం ప్యాసింజర్ రైలు ఒకటి నడుస్తున్నా షటిల్ సర్వీసులుంటేనే అధికారులకు, అనధికారులకు, వ్యాపారస్తులకు, వివిధ రకాల ప్రయాణీకులకు సౌకర్యంగా ఉంది. షటిల్ రైలు సర్వీసులు ఈ మార్గంలో నడిచేలా చర్యలు తీసుకుంటే ప్రయాణీకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం రేణిగుంట-గుంతకల్ రైలు మార్గంలో తగినన్ని రైళ్లు లేని కారణంగా ప్రయాణీకులు ఎక్కువగా బస్సులను ఆశ్రయించక తప్పడం లేదు. షటిల్ రైలు సర్వీసులు రావడం వల్ల ఈ ప్రాంత ప్రయాణీకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కా రానికి నోచుకోవడమే గాక రైలు ప్రయాణాలు చేసేందుకు ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యాలు మెరుగవుతాయి. ప్రస్తుతం జిల్లాలో ప్రయాణిస్తు న్న రైళ్ల సంఖ్య సర్కార్ ఇతర ప్రాంతాలలో చేస్తే 40శాతం కూడా ఉండవంటే అతిశయోక్తి కాదు. రానున్న రోజుల్లోనైనా షటిల్ రైలు ఈ మార్గంలో ప్రవేశపెట్టేందుకు సీమకు చేందిన పార్లమెంటు సభ్యుల సహకారంతో ఇక్కడి పార్లమెంటు సభ్యులు గట్టిగా కృషి చేస్తారా? లేదో? వేచి చూడాలి..

### సచివాలయ సిబ్బంది

## ప్రజలకు అందుబాటులో ఉండాలి



రాయచోటి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి మండల పరిధిలోని కాటిమాయకుంట గ్రామ సచివాలయాన్ని మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సచివాలయాలకు వచ్చే అర్జీల గురించి అడిగి తెలుసుకున్నారు.

## సాని పాయలో తీగ లాగితే... గుజరాత్‌లో డొంక కదిలింది...

3.50 కోట్లు విలువచేసే ఎర్రచందనం దొంగలు స్వాధీనం

ఇద్దరు అంతరాష్ట్ర స్మగ్లర్లు అరెస్ట్




రాజంపేట అర్బన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

రాజంపేట ఫారెస్ట్ డివిజన్ పరిధిలోనిసానిపాయలోస్మగ్లింగ్ మూలాలు. గుజరాత్లో కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం దొంగలు స్వాధీనం. సాని పాయలో ఓ స్మగ్లింగ్ కేసులో నిందితున్ని విచారిస్తుండగా గుజరాత్ లో భారీ ఎర్రచందనం నిలువ చేసే గోడౌన్ విషయం బయటపడింది. దీంతో వెంటనే తిరుపతి టాస్క్ ఫోర్స్ స్మగ్లింగ్ విభాగం అప్రమత్తమైంది. బృందాలుగా ఏర్పడి ఎక్కడికక్కడ దాడులకు శ్రీకారం చుట్టింది. ఫలితంగా ఇద్దరు అంతరాష్ట్ర స్మగ్లర్ల తో పాటు కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనములు స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళితే.. రెడ్ శ్నాడర్ టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ.శ్రీనివాస్ వారి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్సు సిబ్బంది అన్నమయ్య జిల్లా సానిపాయ ప్రాంతంలో ఇద్దరు ఎర్రచందనం ముద్దాయిలను అరెస్టు చేసి విచారించారు వారి ద్వారా గుజరాత్ గోడౌన్ గురించి సమాచారం తెలిసింది. ఈ సమాచారం మేరకు తిరుపతి రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు.టాస్క్ ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ టీమ్ ను గుజరాత్ రాష్ట్రానికి పంపారు.స్థానిక పోలీసుల సహాయంతో గుజరాత్ లోని దీసా పట్టణానికి చెందిన ఉత్తమ్ కుమార్ నందకిషోర్ సోని, అతని స్నేహితులు జోషి హన్స్ రాజ్ విర్జాయ్ జోషి హన్స్ రాజ్ , పటాన్ పట్టణానికి చెందిన పరేష్ జీ కాంతిజీ ఠాకూర్ ఠాకూర్ పెరేష్ జీ లను అరెస్టు చేశారు. నిందితులు నిర్వహిస్తున్న గోడౌన్ లోని 155 ఎర్రచందనం దుంగలను (4952.2కేజీలు), ఒక మారుతీ బ్రీజా కారును స్వాధీనం చేసుకుని, వారిని స్థానిక కోర్టులో ప్రవేశ పెట్టి ట్రాన్సిట్ వారెంట్ పై తిరుపతికి తీసుకొచ్చారు.ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పట్టుబడిన ఎర్రచందనం విలువ సుమారు మూడన్నర కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఈ అంతర్రాష్ట్ర ముద్దాయిలపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అవసరమైతే పిడియాక్ట్ ప్రయోగించి, ఎర్రచందనం స్మగ్లింగ్ కు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీలు జి.బాలిరెడ్డి, వి.శ్రీనివాస రెడ్డి, ఎండీ షరీఫ్, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, ఇన్సపెక్టర్ ఎం. సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ, ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ రెడ్డి, లింగాధర్, ఇతర పీసీలు సోమశేఖర్, జనార్ధన్, ప్రసాద్, రమేష్, శ్యామ్ లను టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ మంగళవారం అభినందించారు.

## భూ అక్రమాలను నివారించేందుకే రెవెన్యూ సదస్సులు

సంబేపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త..



గత పాలనలో జరిగిన భూ అక్రమాలను నివారించేందుకే ప్రజల భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 35 రోజుల్లో వినుతులకు పరిష్కారాలు చూపుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు మంగళవారం సంబేపల్లి మండలం గుట్టపల్లి శెట్టి పల్లెలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో మండల నాయకులు అధికారులతోకలిసి మంత్రి పాల్గొన్నారు ప్రజల నుండి వినతల స్వీకరించారు కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని నోడల్ ఆఫీసర్ డమా పీడీ వెంకటరత్నం చదివి వినిపించారు ఈ సందర్భంగా మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత పాలనలో ఎక్కడా జరిగిన విధంగా మన రాష్ట్రంలో భూ అక్రమంలో జరిగాయని వాటిని నివారించేందుకే గ్రామ సభలో నిర్వహించడం జరుగుతుందన్నారు ఇది రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వమని రైతుల మేడకు ఉరితాడు బిగించే ల్యాండ్ టైటిలింగ్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే రద్దు చేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేదల భూములు ఆక్రమించుకున్న గుండాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు ఇచ్చిన అర్జీలలో సత్వర పరిష్కారానికి వీలైన వి వెంటనే పరిష్కరిస్తామన్నారు తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 35 రోజుల్లో తప్పక పరిష్కరిస్తామని తెలియజేశారు గడిచిన 5 ఏళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధికమయ్యాయి అన్నారు కొందరు దౌర్జన్యాలతో తమ భూములు ఆక్రమించుకుంటున్నారు అంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు శ్రీకారం చుట్టిందన్నారు ఈ సదస్సులో గ్రామీణ ప్రజలకు రైతులకు గొప్ప సదవకాశమని ఈ సదస్సులను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని కోరారు జిల్లాలోనే రెవెన్యూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే భూ సమస్య పరిష్కారానికి సిద్ధ శుద్ధితో పనిచేయాలన్నారు అధికారుల రెవెన్యూ సదస్సుల వచ్చిన ప్రతి అర్జీని క్షుణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు ఇందులో ఒక అర్జీని కూడా మిస్ చేయకూడదని ఆయన అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు తాసిల్దార్ వెంకటేష్ మంత్రి మేనల్లుడు మోర్య రెడ్డిమాజీ జడ్పిటిసి మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి మల్లు విష్ణువర్ధన్ రెడ్డిమాజీ సర్పంచులు నాగేశ్వర్ నాయుడు, శశిధర్ రెడ్డి మండల నాయకులు రవీంద్రారెడ్డి కోటేశ్వర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి శివప్రసాద్ రెడ్డి నూరు ఎకరాల రంగారెడ్డి అఖండ నాయక్ నారా ప్రభాకర్ నాయుడు వేణుగోపాల్ నాయుడు నరసింహనాయుడు , భయ్యా రెడ్డి కొండ భాస్కర్ రెడ్డి తెలుగు దేశం కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## రవాణా శాఖలో వాహన్‌ప్రజలకు పరేషాన్

రవాణా శాఖలో ఓటీఎస్ఐ సేవలు బంద్

ఇకపై అన్ని రకాల సేవలు పరివాహన్ లోనే

నకిలీ ఇన్సూరెన్స్ లకు కళ్లెం

ప్రొద్దుటూరు రూరల్:డిసెంబర్ 17: ప్రభాతవార్త

కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయింది అన్న చందం లా ఉంది రవాణా శాఖలో ప్రవేశపెట్టిన వాహన్ వెబ్సైట్ పరిస్థితి. ఏదైనా సాఫ్ట్వేర్ ను కొత్తగా ప్రవేశపెడితే మునుపటి కంటే సులభతరంగా ఉండాలి,కానీ రవాణా శాఖలో ప్రస్తుతం ప్రవేశపెట్టిన వాహన్ వెబ్సైట్ ప్రజలకు పరేషాన్ తెప్పిస్తోంది. రవాణా శాఖలో గత ఆరు సంవత్సరాలుగా వినియోగదారులకు సేవలు అందిందించి ఓటీఎస్ఐ సేవలు సోమవారం నుండి నిలిచిపోయాయి.ఇకపై రవాణా శాఖలోవినియోగదారులకు అవసరమైన అన్ని రకాల సేవలు కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ అధీనంలోని పరివహన్ వెబ్సైటులో మాత్రమే అందుబాటులోకి వచ్చాయి.ఈ పరివహన్ వెబ్సైటు ను నేషనల్ ఇంఫోర్మటిక్ సెంటర్(వి.ది) అనే సంస్థ నిర్వహిస్తోంది వాహన్ వెబ్సైటు ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టేకి ముందు రవాణా శాఖ ఎన్టీఆర్ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసింది. అక్కడ ఎదురయ్యే సమస్యలన్నీ పరిష్కారం చేసుకుంటూ వచ్చి రాష్ట్రమంతా వాహన్ సేవలను ప్రవేశపెట్టాలన్నది రవాణా శాఖ వారి ఆలోచన. పైలెట్ ప్రాజెక్టుగా ఎన్టీఆర్ జిల్లాలో అమలు చేయగా అక్కడ ఎదురైన సమస్యలను పరిష్కరించడంలో రవాణా శాఖ వారు పూర్తిగా విఫలమవడంతో మళ్లీ కొద్దికాలం అక్కడ కూడా పాత వెబ్సైట్లోనే సేవలందించారు. పైలెట్ ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ వహించని రవాణా శాఖ ఉన్నతాధికారులు రాష్ట్రమంతటా వాహన సేవలను ప్రవేశపెట్టి ప్రజలకు పరేషాన్ తెప్పిస్తున్నారు. పాత వెబ్సైట్లో టాక్స్ చెల్లించిన వాహనాలకు సంబంధించి న డేటా కొత్త సైట్ లో అప్డేట్ కాకపోవడంతో టాక్స్ అప్డేషన్ కొరకు, వినియోగదారుల ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబరు కాకుండా గతంలో వేరే నంబరు ఇచ్చి ఉంటే కొత్త వెబ్సైట్లో మొబైల్ నెంబరు అప్డేట్ చేసుకోవాల్సి వస్తోంది. పాత వెబ్సైట్లో పబ్లిక్ ట్రాక్టర్లకు ఫిట్నెస్ పరీక్షలు ఉండవు, ఇలాంటి వాహనాలు కొత్త వెబ్సైట్లో ట్రాన్స్ఫర్ కొరకు వచ్చినప్పుడు ఎఫ్సీ సమయం ముగిసిపోయింది ఎఫ్ సి అప్డేట్ చేసుకోవాల్సిందిగా సిస్టం చెప్తోంది, ట్రాలి కి మాత్రమే ఫిట్నెస్ ఉండేవి, ప్రస్తుతం ట్రాక్టర్ కు కూడా ఫిట్నెస్ పరీక్షలు చేసుకోవాల్సి రావడం ప్రజలకు ఆర్థికంగా భారం అవుతోంది.వీటికి తోడు ప్రధానంగా పాత వెబ్సైట్లో గత నెల, రెండు నెలల ముందు ట్రాన్స్ఫర్ చేసుకున్న వాహనాలకు సంబంధించినటువంటి కొత్త యజమానుల డేటా వాహన్ వెబ్సైట్లో అప్డేట్ కావడం లేదు. కొత్త యజమాని వివరాలు అప్డేట్ కొరకు రవాణా శాఖ కార్యాలయంకు వెళ్లిన అక్కడి అధికారులు అప్డేట్ చేసే అవకాశం మాకు కూడా లేదు అని, రవాణా శాఖ ప్రధాన కార్యాలయాల్లో మాత్రమే అప్డేట్ చేయాల్సి ఉందని అక్కడికి మెయిల్ పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. వాహన్ వెబ్సైట్లో ఎదురయ్యే పలు సమస్యలను స్థానిక రవాణా శాఖ కార్యాలయంలోని అధికారులు పరిష్కరిస్తున్నా కొన్ని సమస్యల పరిష్కారం స్థానిక రవాణా శాఖ అధికారుల పరిధిలో లేకపోవడంతో విజయవాడలోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయానికి మెయిల్ ద్వారా, వాట్సాప్ ద్వారా పంపించి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. దీంతో కొంత కాలయాపన జరుగుతుండడంతో కొందరు ప్రజలు రవాణా శాఖ అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న సంఘటనలు పలు రవాణా శాఖ కార్యాలయాల్లో ఎదురవుతున్నాయి. రాష్ట్రంలో వాహనం పోర్టల్ ను ప్రవేశపెట్టేముందు రవాణా శాఖ ఉన్నతాధికారులు ఆ శాఖ సిబ్బందికి ఎలాంటి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించకుండా తూ తూ మంత్రంగా సూచనలు సలహాలు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో కొత్త సాఫ్ట్వేర్ లో ఎదురయ్యే సమస్యల పరిష్కారం ఎలా చేయాలో అర్థం కాక స్థానిక రవాణా శాఖ అధికారులు తల పట్టుకుంటున్నారు. తమ పనులు మన నిమిత్తం రవాణా కార్యాలయానికి వచ్చే ప్రజలు అధికారులు తమ సమస్యలు పరిష్కరించడం లేదంటూ స్థానిక రవాణా శాఖ కార్యాలయ సిబ్బందితో వాగ్వివాదానికి దిగడంతో పాటు ,గొడవలకు దిగిన సంఘటనలు కూడా పలు చోట్ల ఎదురవుతున్నాయి.

### ..టూరిస్ట్ బస్సు యజమానుల గగ్గోలు:..

రాష్ట్రంలో అయ్యప్ప స్వామి మాల ధరించి శబరిమల యాత్రకు వెళ్ళే భక్తులు ఏ ఏటికి ఆ ఏడు పెరుగుతూనే వున్నారు. కాంట్రాక్టు కారెజి పర్మిట్లు వుండే బస్సుల యజమానులకు ఈ శబరిమల యాత్రకు వెళ్ళే భక్తులు ప్రధాన ఆదాయం.సరిగ్గా అయ్యప్ప భక్తులు శబరిమల యాత్రకు వెళ్ళే సమయంలోనే ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా రవాణా శాఖ పాట వెబ్సైటు మూసివేయడం,కొత్త వెబ్సైటులో తాత్కాలిక పర్మిట్లు రాకపోడం తో బస్సుల యజమానులు గగ్గోలు పెదుతున్నారు.టూర్ కు సంబందినచిన కాంట్రాక్టర్లు నెల ,రెండు నెలల ముందే బస్సు యజమానులకు అడ్వాన్సులు చెల్లించి బస్సులు బుక్ చేసుకుంటారు,బస్సు బయలుదేరే రోజు నుండి తిరిగి వచ్చే తేది వరకు బస్సు యజమాని కాంట్రాక్టర్ సూచించిన విధంగా బస్సు వెళ్ళే రూటులోని ఊరిపేర్లు నమోదు చేసి తాత్కాలిక పర్మిట్లు తీసుకొని కాంట్రాక్టర్ కు ఇచ్చి బస్సు పంపిస్తారు.ప్రస్తుతం హటాత్తుగా రవాణా శాఖ వెబ్సైటు మారడం,కొత్త వెబ్సైటులో సమయానికి తాత్కాలిక పర్మిట్లు రాకపోవడం తో కీలకమైన సమయంలో ఆదాయం కోల్పోవలసి వస్తోందని బస్సు యజమానులు వాపోతున్నారు. కొందరు బస్సు యజమానులు తాత్కాలిక పర్మిట్లు లేకున్నా బస్సు ను పంపిస్తున్నారు,ఇలాంటి బస్సు లు రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ల తనికిలలో దొరికినపుడు భారీగా జరిమానాలు విధిస్తున్నారు. తాత్కాలిక పర్మిట్లు రావడం లేదని తెలిసికూడా జరిమానాలు ఎలా విధిస్తారని,ఏడాదికి ఒక్కో బస్సు కు సీట్ల సంఖ్య ను బట్టి రెండు లక్షల నుండి మూడు లక్షల రూపాయలు పన్నులు చెల్లిస్తున్నామని,ఇన్సూరెన్స్ కు సుమారు డెబ్బయ్ వేల రూపాయలు చెల్లించి, నిలీ లు కట్టుకుంటూ బతుకు దెరువు కోసం బస్సులు నడుపుకుంటుంటే కేవలం తాత్కాలిక పర్మిట్లు లేవని జరిమానాలు విధించడం అన్యాయం అని పలువురు బస్సు యజమానులు వాపోతున్నారు.మేము ఏడాదంతా ఎదురు చూసేది అయ్యప్ప స్వాముల శబరిమల యాత్రకు వెళ్ళే బాడుగల కోసమేనని,సరిగ్గా శబరిమల యాత్రలు జరిగే సమయంలోనే రవాణా శాఖ అధికారులు పాత వెబ్సైటు మూసివేసి మా పొట్ట కొట్టిందని బస్సు యజమానులు ఆవేదన వ్యక్తం చేసారు. అంతేకాకుండా రాష్ట్రంలోని పలువురు బస్సు,లారి యజమానులు స్తానిక శాసన సభ్యులను కలిసి ఈ వాహన్ వెబ్సైటు మాకొద్దు అంటూ,పాత వెబ్సైటు నే కొనసాగించాలంటూ వేడుకున్నున్నారంటే వాహన దారులను ఈ వాహన్ వెబ్సైటు ఏ స్థాయిలో బెంబేలు ఎత్తిస్తోందో అర్థం చేసుకోవచ్చు. ఏది ఏమైనా దేశవ్యాప్తంగా రవాణా శాఖ సేవలన్ని ఒకే గొడుగు కిందకు తెచ్చేందుకు ప్రయతిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఆలోచన మంచిదే అయినా రాష్ట్ర ప్రభుత్వం కొత్త సాఫ్ట్వేర్ లోని సమస్యలు పరిస్కరించకుండా ముందస్తు సమాచారం ఇవ్వకుండా పాత వెబ్సైటు మూసివేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రికి ఘన స్వాగతం పలికిన శెట్టిపల్లె గ్రామ ప్రజలు

సంబేపల్లి, డిసెంబర్ 17: ప్రభాతవార్త



రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంబేపల్లి మండలం శెట్టిపల్లె గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు శెట్టిపల్లి గ్రామం నందు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో కలిసిమల్లు విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో గజమాలతో, పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ మంత్రివర్యులు ఓపికగా విని వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శెట్టిపల్లెలో మాజీ జడ్పిటిసి మల్లు నరసారెడ్డి మల్లు విష్ణువర్ధన్ రెడ్డి లు ఏర్పాటు చేసిన విందు భోజనానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు

సంబేపల్లి, డిసెంబర్ 17: ప్రభాతవార్త



రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం శెట్టి పల్లెలో రెవెన్యూ సదస్సుల సందర్భంగా శెట్టిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ను మంత్రి విసిట్ చేశారు. ఈ సందర్భంగా శెట్టిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు తమ పాఠశాలకు ప్రహరీ కూడా నిర్మించాలని మంత్రివర్యులకు వినతిపత్రం సమర్పించారు. దీంతో మంత్రి వెంటనే స్పందించి ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు మంచి విద్యనందించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం మీపై ఉందన్నారు.ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునని మంత్రి తెలిపారు.

## సి కందులవారిపల్లెలో రెవెన్యూ సదస్సు

**చిట్వేలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సి కందులవారి పల్లి గ్రామంలో ఎమ్మార్వో మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు.18 ఫిర్యాదులు అందాయని, సత్వరమే పరిష్కరిస్తామని ఎమ్మార్వో అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు రామాంజనేయులు నాయుడు, కాకర్ల నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. మీ సమస్యలను విన్నవించిన వెంటనే పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారి సిద్ధంగా ఉన్నారన్నారు. అవసరమైన ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు. తమ గ్రామ ఎస్సీ, ఎస్టీలకు ఇంటి స్థలాలు మంజూరు విషయమై ఎమ్మార్వోతో చర్చించారు. ప్రభుత్వానికి నివేదించి చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గురుమోహన్, మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గున్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 17 ప్రభాతవార్త.**

అనుమానాస్పద స్థితిలో ఓ మహిళా మృతి చెందిన సంఘటన మంగళవారం బి.కొత్తకోటలో చోటుచేసుకుంది. బి.కొత్తకోట సీఐ జీవన్ నాధన్ బాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గుమ్మసముద్రం పంచాయతీ, గుడ్లవారిపల్లికు చెందిన జనార్ధన్ భార్య దాసరి విజయనిర్మల(34) ఇంట్లో నే ఆపస్మారక స్థితిలో పడిఉండగా కుటుంబీకులు గమనించి వెంటనే బి కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్సలు అందించిన డాక్టర్లు ఆమె పరిస్థితి విషమంగా ఉందని వెంటనే మదనపల్లికి వెళ్లాలని సూచించడంతో, అక్కడి నుంచి 108 వాహనములో చికిత్సల నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. డాక్టర్లు పరీక్షిస్తుండగా ఆస్పత్రిలోనే విజయనిర్మల మృతి చెందిందని తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు విక్రయించ వద్దు

**పులివెందుల రూరల్, డిసెంబరు 17, ప్రభాతవార్త :**

పులివెందుల పురపాలక పరిధిలో ప్లాస్టిక్ కవర్లు విక్రయించవద్దని కమీషనరు రాముడు సూచించారు. పార్నపల్లి రోడ్డు నందు గల పలు దుకాణాలపై మంగళవారం మున్సిపల్ ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ యన్. రాఘవేంద్ర ఆధ్వర్యంలో శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ సెక్రటరీ లతో కలిసి ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ క్యారీబ్యాగుల పై తనిఖీలు నిర్వహించి స్వాదీనం చేసుకున్నారు. ఈ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల అమ్మకం చేసే అంగళ్ళ లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకుండా ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగుల, స్టీల్ క్యారియర్లు వాడాలని కోరారు.

## ఎల్ఎస్డిజి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం



**చిట్వేలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

స్థానికీకరణ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై ఎంపీడీవో అధ్యక్షతన మంగళవారం ఎంపీడీవో సభ భవనమందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం నుండి జిల్లా మేనేజ్మెంట్ ట్రైనింగ్ అధికారి సురేష్ పాల్గొని గ్రామ సర్పంచులకు మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చారు. స్థానికంగా ఉన్న వనరులను ఉపయోగించు కుని పంచాయతీలను సుస్థిర అభివృద్ధి వైపు నడిపించాలని సూచించారు. పారిశుద్ధం త్రాగునీరు మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు పాల్గొన్నారు.

## అంకాలమ్మకు విశేష పూజలు

**తొండూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త :**

లోక కల్యాణం కోసం గ్రామ దేవత శ్రీ అంకాళమ్మ వారికి మంగళవారం ఉదయం అభిషేకం, విశేష పూజలు చేశారు. మండల పరిధిలోని ఇనగలూరులో మంగళవారం శ్రీఅంకాళమ్మకు 41 రోజు కావడంతో దేవస్థానంలో ఈ విశేష పూజలు జరిపించారు. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మకు అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. గ్రామదేవత అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి . ఆ తరువాత లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్దోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం పూజలను నిర్వహించబడ్డాయి.

## సుస్థిరాభివృద్ధిపై అవగాహన సదస్సు

**కమలాపురం, డిసెంబరు 17, ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ సుస్థిరాభివృద్ధిలో అన్ని శాఖలకు చెందిన అధికారులు భాగస్వాములు కావాలని జడ్పీ సీఈవో ఓబులమ్మ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖలకు చెందిన సచివాలయ ఉద్యోగులకు సుస్థిరాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఈవో హాజరై మాట్లాడుతూ సమన్వయంతో పని చేసి పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వం 9 అంశాలతో కూడిన లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. పంచాయతీలకు వచ్చే రాబడి, సాధారణ నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. అనంతరం బాల్య వివాహాలను రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు. తరువాత కార్యాలయంలో జరుగుతున్న మరమ్మతు పనులను ఆమె పరిశీలించారు. మాస్టర్ శిక్షకుల నిరంజన్‌రెడ్డి, గంగాధర్, కెజియా, రాఘవరెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 10 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**సిద్ధవటం, డిసెంబరు 17, ప్రభాతవార్త:**

సిద్ధవటం మండలంలోని మాచుపల్లి పెన్నానది నుంచి ఇసుకను అక్రమంగా 10 ఇసుక ట్రాక్టర్లను తరలిస్తున్నట్లు సిద్ధవటం ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాచుపల్లి పెన్నానది నుంచి కడపకు ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించామన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 10 ట్రాక్టర్లు పట్టుకొని స్థానిక పోలీసు స్టేషన్‌కు అప్పగించామన్నారు. మరో రెండు ఇసుక ట్రాక్టర్లు తప్పించుకున్నాయని వాటిపై రిపోర్టు పెట్టాలని వీఆర్వోలకు ఆదేశించామన్నారు. ఈ మేరకు పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లకు జరిమానా వేధిస్తామన్నారు. ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయించడం నేరమన్నారు.

## 2వ రోజు శిక్షణ తరగతులు

**పెండ్లిమర్రి, డిసెంబరు 17, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన పెండ్లిమర్రి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సుస్థిరాభివృద్ధి పేదరిక నిర్మూలనపై మంగళవారం 2వ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరిశీలకురాలు భార్గవి హాజరై శిక్షణ కేంద్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రభుత్వం నిర్వేశించిన లక్ష్యాలను సాధించడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి మరియు మహిళా సాధికారత, చిన్నారుల భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఈవోపీఆర్డీ శివరాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి, గంగులయ్య పాల్గొన్నారు.

## మీ భూమి మీ హక్కును వినియోగించుకోండి




**చాపాడు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మీ భూమి, మీ హక్కును రైతులందరూ వినియోగించుకోవాలని మండల తహసీల్దార్ రమాకుమారి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోమాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ భూములను ప్రభుత్వం రీ సర్వే చేసేటప్పుడు దగ్గర ఉండి సర్వే చేయించుకోవాలని ఆమె సూచించారు. ఆ సమయంలో అధికారులు చేసే సర్వేలో పాల్గొనకుండా ఆ పని ముగిసిన తర్వాత రెవెన్యూ అధికారుల వద్దకు వచ్చి తప్పులు జరిగాయని ఫిర్యాదులు చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికే మండలంలో రెండు విడతలుగా రీ సర్వే జరిగిందని, ఆ సర్వేలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు రావడం జరుగుతోందన్నారు. అయితే ప్రస్తుతం మండలంలో మిగిలిపోయిన ఎనిమిది రెవెన్యూ గ్రామాల్లో త్వరలో రీ సర్వే జరుగుతుందని అప్పుడు సంబంధిత రైతులు దగ్గర ఉండి సర్వే చేయించుకోవాలన్నారు. అప్పుడు సమస్యలు నివారించడానికి వీలవుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల సమస్యలను గడువులోగా పరిష్కరించడం జరుగుతోందని ఆమె సూచించారు. రైతులందరూ తమ సమస్యల్ని అర్జీల రూపంలో ఇస్తే వాటికి అధికారులు రశీదులు ఇవ్వడం జరుగుతుందని, ఆ తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని ఆమె వివరించారు. సోమాపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి 24అర్జీలు రావడం జరిగిందన్నారు. వీటికి సకాలంలో పరిష్కారం చూపుతామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిలు కృష్ణారెడ్డి, నారాయణ స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివశంకర్ రెడ్డి, వీఆర్ఓ సుబ్బన్న, రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 13 ఛైర్మెన్‌గా రెడ్యం రవీంద్రారెడ్డి

**ఖాజీపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**



కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ 13ఛైర్మెన్‌గా రెడ్యం రవీంద్రారెడ్డిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత శనివారం నాడు జరిగిన సాగునీటి ఎన్నికల్లో చెన్నముక్క పల్లె నీటి సంఘానికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రెడ్యం రవీంద్రారెడ్డి 13 డిస్ట్రిబ్యూటరీ ఛానల్ కమిటీ ఛైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రెడ్యం రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సహకారం, ఆశీస్సులతో చేపట్టిన ఈ బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ రైతన్నలకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కాలువలకు సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరించడంతో ముందుంటానని తెలిపారు. అలాగే వైస్‌ఛైర్మెన్‌గా పత్తూరు నీటి సంఘం అధ్యక్షులు నంద్యాల వెంకటసుబ్బయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తనకు తన మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ తాను, తమ ఛైర్మెన్ ఇరువురము ఎల్లవేళలా రైతన్నలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

## రావులపల్లి పంచాయతీలో అభివృద్ధి పనులు

**ఖాజీపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**



రావులపల్లి పంచాయతీలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి అని రావులపల్లి సర్పంచ్ పైడేల శివరామిరెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా గత రెండు రోజుల నుండి పంచాయతీ పరిధిలోని పాటిమీద పల్లి గ్రామంలో డ్రైనేజీ, పూడిక తీత పనులు చేయించామని రాబోయే రెండు రోజుల్లో పాటిమీదపల్లిలో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్లు అలాగే రావులపల్లి స్మశానవాటికకి సంబంధించిన పనులను సైతం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వీధి దీపాల స్థానంలో కొత్త వీధి దీపాలు మరియు అవసరమైన చోట కొత్త వీధి దీపాలు ఏర్పాటుచేయనున్నట్లు సర్పంచ్ పైడేల శివరామిరెడ్డి అన్నారు. తదుపరి పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాల సమస్యల పరిష్కారానికి పటిష్టమైన ప్రణాళికలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పంచాయతీల, గ్రామాల అభివృద్ధికి సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న మన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అలాగే శుక్రవారం నాడు గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సుకు ప్రజలు హాజరై తమ భూ సమస్యలని సత్వర పరిష్కారం కొరకు అధికారుల ముందుకు తీసుకుని రావాలని సర్పంచ్ పైడేల శివరామిరెడ్డి పిలుపునిచ్చారు.

## డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**దువ్వూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

కేసీ కెనాల్ 10వ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి, మైలవరం ఈఈ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మైదుకూరు కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీలో 6మంది టీసీలు ఉండగా మంగళవారం దువ్వూరులోని కేసీ కాలువ కార్యాలయం నందు సమావేశమై డిస్ట్రిబ్యూటరీకి కమిటి అధ్యక్షునిగా దువ్వూరుకు చెందిన కోనేటి హరినాధ్‌ను, ఉపాధ్యక్షులుగా నంద్యాల లోకేశ్వర్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ పుల్లయ్య, ఏఈ పవన్‌కుమార్ రెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టౌన్ ఇంచార్జ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

**దువ్వూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**



స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవన్‌లో గ్రామ పంచాయతీల అభివృద్ధి, ప్రణాళిక చేపట్టవలసిన అంశాలపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ శిక్షణలో ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ సొంత వనరులు సమకూర్చుకొని గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. పంచాయతీకి ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు, విద్యుత్ చార్జీలు, నీటి సరఫరాకే సరిపోతుందని అందువల్ల నిధులు సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, సర్పంచ్‌లు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి మంచి స్పందన

**రామాపురం డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని చిట్లూరు కస్పాలోని శివాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన రమాదేవి శ్రీ రామా దేవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరంను గాలివీటి సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి వందమంది పైగా రోగులు హాజరయ్యి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కిడ్నీ ఎముకులు కీళ్ల దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్ష అనంతరం రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు దేవదర్శన్ రెడ్డి. రామకృష్ణ గౌడ్. సహదేవ రెడ్డి. మానిటింగ్ కమిటీ సభ్యుడు గంప వెంకటరమణ. చిన్నప్ప లక్ష్మయ్య. రమేష్. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



**రామాపురం : డిసెంబర్ 17 ప్రభాతవార్త**

భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశమని రామాపురం తాసిల్దార్ రామాంజనేయులు అన్నారు. మండలంలోని సరస్వతి పల్లి.గువ్వల చెరువు. సచివాలయంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదసుకు ఆయన హాజరై మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్నవారు ఫిర్యాదు చేస్తే వెంటనే వీఆర్వో ద్వారా వాటిని పరిష్కరిస్తామని అన్నారు. గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కారానికి చొరవ తీసుకుంటామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మనీ. ఆర్ ఐ సమ్మత్ ఖాన్. రెడ్డి.సర్పంచ్ మున్నీర్ భాష విఆర్ఓ సుబ్బారెడ్డి.టిడిపి నాయకులు రాజంపేట టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు. గడికోట భాస్కర్ రెడ్డి.గడికోట అనంత పద్మనాభ రెడ్డి అన్నయ్య. ఐ టి డి పిబాబు. అజామ్ టిడిపి హరి ప్రసాద్ శివయ్య ఈశ్వరయ్య నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: సరస్వతి పల్లెలో రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ రామాంజనేయులు పలువురు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు వ్యాక్సిన్

**రామసముద్రం, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**



మండలంలోని పెద్దకురపల్లె గ్రామ పంచాయితనీ తిరుమలరెడ్డి పల్లె గ్రామంలో మంగళవారం పశు వైద్యాధికారి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలనో పశువులకు పిటిఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే డిడి సత్యనారాయణ పశువుల ఉన్న రైతుల షెడ్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ప్రసాద్‌రెడ్డి, భూషణ్, దామోదర్‌రెడ్డి, సుబ్రమణ్యం, రైతులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలో రెవెన్యూ సదస్సు

**రామసముద్రం, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**



రెవెన్యూ సమస్యల పరిష్కారానికే సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ నిర్మాలాదేవి తెలిపారు. మంగళవారం ఊలపాడు పంచాయితీలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సమస్యలు ఉన్న ప్రతి రైతు అర్జీలు సమర్పించి పరిష్కరించుకోవాలని సూచించారు. 24అర్జీలు వచ్చినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ నిర్మలాదేవి, సర్వేయర్ నాగరాజు, ఫారెస్టు అధికారి చిట్టిబాబు, విఆర్ఓ శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో కోర్టులో గంగమ్మ

**మదనపల్లె, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

మదనపల్లె పట్టణం బెంగుళూరు రోడ్డులోని కోర్టులో గంగమ్మ మంగళవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సుస్మిత్‌సాయి అమ్మవారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మనవారికి నైవేద్యరూపంలో సమర్పించిన ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. మంగళవారం కావడంతో ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

## ఐత్రిబుల్‌ఈచే వృత్తిపరమైన అభివృద్ధికి దోహదం

**కురబలకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**



ప్యాకల్టిలకు ఐత్రిబుల్‌ఈచే వృత్తిపరమైన వృద్ధికి దోహదపడుతుందని ముఖ్య అతిధి డాక్టర్ వై.విజయలత అన్నారు. మంగళవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐదురోజులు పాటు నిర్వహించే అంతర్జాతీయ ప్యాకల్టి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నానో టెక్నాలజీపై ఐ త్రిబుల్‌ఈ సమ్మర్ స్కూల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐ త్రిబుల్‌ఈ సభ్యత్వం యొక్క ప్రాముఖ్యత, విస్తారమైన వృత్తిపరమైన అధ్యాపకులకు వివరించారు. దీని ద్వారా ప్రపంచ నిపుణలతో కనెక్టు అవ్వడానికి అత్యాధినిక పరిశోదనాలు యాక్సస్ చేయడానికి వివిధ అంతర్జాతీయ పరిశోదనలు పాల్గొనడానికి ప్రత్యేక అవకాశం కల్పిస్తుందని తెలిపారు. సాంకేతిక సంఘటనలు అభివృద్ధి చెందుతున్న ఇంజనీరింగ్ టెక్నాలజీ కంప్యూటర్ రంగాల్లో సభ్యత్వ ఆవిష్కరణ వృత్తిపరమైన అభివృద్ధితో పాటు ఎలా పెంపొందిస్తోదని ఆమె వివరించారు. ఐదు రోజులు పాటు నిర్వహించే ప్యాకల్టీ డెవలప్‌మెంటు కార్యక్రమంలో 11మంది అత్యంత పరిశోదకులచే నానో టెక్నాలజి ఫర్ ఇంటిగ్రేటింగ్ రోబోటిక్స్ హెల్త్‌కేర్ ఎన్విరాల్‌మెంటు సస్టైనబిలిటిపై శిక్షణను అందజేయనున్నట్లు అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సంతోష్‌ఎస్, డాక్టర్ ఎం.ఎ.జబ్బార్, డాక్టర్ లీగ్ జయప్రకాషన్, డాక్టర్ ప్రొపెసర్‌జేమ్స్ మోరీస్‌లు పాల్గొనగా కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, డాక్టర్ తులసీరామ్‌నాయుడు, ఎస్.రాజశేఖరన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్ కల్పన, ఐత్రిబుల్ కోఆర్డినేటర్ సి.కుమార్‌లు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ

**కురబలకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**




కురబలకోట ఎంపిడిఓ కార్యాలయంలో రెండురోజులు పాటు స్థానిక సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణా కార్యక్రమాలను మంగళవారం ఎంపిడిఓ గంగయ్య నిర్వహించారు. రెండురోజులు పాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమాలకు మండలంలోని మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, తదితర సచివాలయ సిబ్బంది ఈ శిక్షణా తరగతులను ఎంపిడిఓ నిర్వహిస్తున్నారు.

## రాష్ట్ర టిడిపి సభ్యత్వాలు 74లక్షలు

**ములకలచెరువు, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదాలు 74లక్షలకు చేరడం హర్షనీయమని బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు అన్నారు. మంగళవారం ములకలచెరువు మండల దేవులచెరవులో సభ్యత్వం నమోదుకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకుంటే కార్యకర్తలకు గుర్తింపు పొందడమే కాకుండా రెండేళ్ళ వరకు రూ.5లక్షలు వ్యక్తిగత భీమా వర్తిస్తుందని తెలిపారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో ఇప్పటివరకు 55వేల వరకు సభ్యత్వ నమోదాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమనాయుడు, సాయికుమార్, శ్రీనివాసులు, రాము, శంకర్, రామచంద్ర, సోమశేఖర్, సిద్దప్ప పాల్గొన్నారు.



## శిక్షణ కార్యక్రమం విజయవంతం



**కలికిరి, డిసెంబరు 17, ప్రభాతవార్త:**

కలికిరి ఎంఆర్‌సీ భవనం ఆవరణంలో మంగళవారం ఎంపీడీవో భానుమూర్తిరావు ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి స్థానికీకరణపై పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో భానుమూర్తిరావు, ఈవోఆర్డీ మహ్మద్ రియాజుద్దీన్, ఏపీఎం దేవసేన, సర్పంచులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి అంటే ప్రజల అవసరాలను తీర్చడంతో పాటు భవిష్యత్ తరాల వారి కోసం వనరులను మిగిలిస్తూ సద్వినియోగం చేసేలా సుస్థిరత సాధించడమన్నారు. ఈ శిక్షణలో నీటి సమృద్ధి గల గ్రామాల తయారీ, పేదరికం లేని మెరుగైన జీవనోపాదుల గురించి సామాజిక న్యాయం, సామాజిక భద్రత గురించి పంచాయతీలలో ప్రజల అవసరాలు తీర్చేందుకు వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశాలపై మహిళలు చిన్నపిల్లలు, గర్భవతుల ఆరోగ్య భద్రతపైన శిక్షణ కార్యక్రమం జరిగింది. మొదటి రోజు శిక్షణలో సర్పంచులు ఎ.రెడ్డిరామ్, ఆర్.వెంకటరెడ్డి, గంగయ్య, కలికిరి పంచాయతీ ఈవో అశోక్, గుట్టపాలెం పంచాయతీ కార్యదర్శి తిమ్మారెడ్డి, మేడికుర్తి పంచాయతీ కార్యదర్శి మయూరి, మునోళ్ల పంచాయతీ కార్యదర్శి రేఖలు పాల్గొన్నారు. మిగతా పంచాయతీ కార్యదర్శులు శిక్షణకు గైర్హాజరయ్యారు. ఈ శిక్షణలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్, ఎంఈవో కరీముల్లా, మండల రిసోర్స్ పర్సన్ శంకర్, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్తాజ్, ఏఎన్ఎంలు, వెలుగు ఏపీఎం దేవసేన, పలువురు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం.

**రైల్వే కోడూరు డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని సీయవరం కమ్మపల్లి నందు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఉచిత వైద్య శిబిరం మరియు గర్భకోశ వ్యాధుల చికిత్స మెగాపశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ రమేష్, రాజంపేట డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విజయభాస్కరరావు, నాగ శిరీష, సెట్టిగుంట పశు వైద్యాధికారి ప్రతాప్ తదితరులు మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో పనిచేస్తున్న 13 మంది నాయకులు పశుసంవర్ధక సహాయకులు గోపాల్ మిత్ర తదితరులు పనిచేస్తున్నారని పశువులకు అవసరమైన వైద్యాన్ని పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఈ గ్రామం నందు 32 పశువులకు చూలు నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని 28 పశువులకు గర్భకోష పరీక్షలు చేసి తగు మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వివిధ రకాల మందులు ఇస్తూ నివారణ పిడుదులు నివారణ మందు పిచికారి తదితర కార్యక్రమాలను ఈ గ్రామంలో చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సియ వరం కమ్మపల్లి గ్రామస్తులు డాక్టర్ రమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలి



**లక్కిరెడ్డిపల్లె: డిశంబరు 17, ప్రభాతవార్త**

గ్రామాలు సుస్థిరాభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని ఎంపిడిఓ రెడ్డెయ్య పేర్కొన్నారు. మంగళవారం ముస్థానిక ఎంపిడిఓ సభాభవనంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికిలోకలైజేషన్ సస్టైనబుల్ డెవలప్స్ ంట్పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం పేదరిక నిర్మూనకొసం ప్రత్యేక చర్యలు చేపడుతోందని గ్రామా పంచాయతీ,వివాలయ సిబ్బంది గ్రామంలో ని సమస్యలను గురించి సమస్యలు పరిస్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక తయారు చేసి గ్రామాలను సుస్థిర అభివృద్ధి చేయాలన్నారు.ముఖ్యంగా నిరక్షరాస్యత నిర్మూల, ఆర్థిక సామాజిక, రాజకీయంగా ఎదగాలంటే, పేదరకం నిర్యూలించాలన్నారు. గ్రామాలలో మౌలిక వసతు రూపకల్పపై ప్రత్యేక దృష్టిసారించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యదర్శులు సుదర్శన్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంగీత అభిమానులకు తీరనిలోటు..

**కడప కార్పొరేషన్ , డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

ప్రముఖ తబలా విద్యాన్సుడు జాకీర్ హుస్సేన్ మరణం సంగీత అభిమానులకు తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ అమీర్ బాబు అన్నారు. మంగళవారం కడప ఎన్జీవో కాలనీలోని తనని నివాసంలో జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి నేత అమీరు బాబు మాట్లాడుతూ జాకీర్ హుస్సేన్ తన చిన్ననాటి నుండి తన తండ్రి వస్తాద్ అల్లరక వద్ద తబలను నేర్చుకుని 11 సంవత్సరాల లోనే ఎన్నో కచేరీలను నిర్వహించారన్నారు. జాకీర్ హుస్సేన్ అందరి మన్నలను పొందిన పొందాలని చెప్పారు. తబలా సంగీత కళాకారుడు జాకీర్ హుస్సేన్ మరణం ప్రతి ఒక్క సంగీత కళాకారులకు తిరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత అభిమానులు టిడిపి నాయకులు అబ్దుల్ రాయల్ కరిముల్లా, నాసర్వలి. బుల్లెట్ నూర్ భాషా. ఏజాస్. ఆదిల్.తోసీఫ్. కరీం పాల్గొన్నారు.

## సదస్సులతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట

**మదనపల్లె, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

రెవెన్యూ సదస్సులతో భూ ఆక్రమణలను అరికట్టవచ్చునని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం పట్టణంలోని బికెపల్లి రెండవ వార్డులో రెవెన్యూసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ డికేటి భూములను కబ్జాచేసినా, విక్రయించినా చట్టరిత్యా నేరం అన్నారు. డికేటి భూములను కొనుగోలు చేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో బికెపల్లి పరిసర ప్రాంతాల్లో భూకబ్జాలు ఎక్కువుగా జరిగాయని వీటిఅన్నింటిని వెలికితీసి అర్హులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. 23నుంచి 26వ తేది వరకు పట్టణంలో పర్యటించి అర్హులైన వారికి పథకాలు మంజూరుకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. తొలుత సబ్‌రిజిష్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిష్టర్ లావాదేవీలను అడిగి తెలుసుకొన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన రిజిస్ట్రేషన్లు జరగాలన్నారు. అనంతరం బికెపల్లిలో దోభిఘాట్ స్థలం విషయమై రజకసంఘం నాయకులు నాగయ్య, క్రిష్ణమూర్తిల ఆహ్వానం మేరకు దోభిఘాట్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. వారికి ఎకరా స్థలం కావాలని కోరగా పరిశీలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. త్వరితగతిన దోభిలకు స్థలం కేటాయించాలని ఆదేశించారు. ఆప్‌కిఅవాజ్ రాష్ట్ర కమిటీ ముద్రించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలు ఐక్యతతో కలసి ముందుకు నడవాలన్నారు. సోదరభావంతో ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సిద్దవటం, డిసెంబరు 17, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో శ్రీనలంద పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుస్తీ పోటీలలో అండర్-17 విభాగంలో పదో తరగతికి చెందిన బాలుగారి శ్రీశశాంక్, 9వ తరగతికి చెందిన షేక్ మొహమ్మద్ ఫాజిల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఇరువురిని మండల విద్యాశాఖాధికారిని అరుణ అభినందించారు. అలాగే వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అలాగే ఈ జాతీయ స్థాయి పోటీలు జనవరి 2 నుంచి 6 వరకు ఛత్తీస్‌ఘడ్‌లోని రాయిపూర్‌లో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. జాతీయ స్థాయికి ఎన్నిక కావడంపై శిక్షణ ఇచ్చిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ వెంకటేష్‌లను ఈ సందర్భంగా కరస్పాండెంట్ అభినందించారు. అలాగే ఇరువురు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారని వారు తెలిపారు.

## ప్రతి అర్జీదారుని సమస్యను పరిష్కరిస్తాం

సిద్దవటం, డిసెంబరు 17, ప్రభాతవార్త:



ప్రతి అర్జీదారుని సమస్యను పరిష్కరిస్తామని డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్ తెలిపారు. మండలంలోని పొన్నటిలు కొత్తపల్లి గ్రామం జిల్లా పరిషత్ హైస్కూలులో మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా భూ సమస్యలు పరిష్కరించాలని పలువురు రైతులు అర్జీలను సమర్పించారు. సర్వేనెంబరు 48/2 విస్తీర్ణం 0.35 సెంట్లు పట్టా భూమిలో 8 సెంట్లు భూ ఆక్రమణ చేశారని తన పొలాన్ని సర్వే చేసి అన్యాక్రాంతం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మహిళా రైతు సామ్రాజ్య లక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ రైతుల ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సర్వేయర్ సుదర్శన్, వీఆర్వో గంగన్న, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో సేల్స్‌ట్యాక్స్ దాడులు

ప్రొద్దుటూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పేరు వినగానే బాగా వినిపించేది పసిడి వ్యాపారం, వస్త్ర వ్యాపారం. ఈ రెండు వ్యాపారాల కోసం ప్రొద్దుటూరు పట్టణం, మండలంతో పాటు, రాయలసీమ నలుమూలల నుండి ప్రజలు వస్తారు. ఈ వ్యాపారాలను మంగళవారం సేల్స్ ట్యాక్స్ అధికారులు సాధారణ తనిఖీలు, ఉన్నతాధికారుల ఆదేశాలు అంటూ సోదాలు నిర్వహించారు. వివరాల్లోకెళితే... పట్టణంలోని మెయిన్ బజార్ లో వున్న వురుటూరు గోపాలకృష్ణయ్య జ్యువెలర్స్‌లో సేల్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దాదాపు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6.30 వరకు ఈ షాప్ లో అధికారులు దాడులు నిర్వహించారు. కాగా ఈ దాడుల అనంతరం అధికారులను వివరాలు తెలపాలని అడుగగా సేల్స్ ట్యాక్స్ అధికారులు వివరాలు చెప్పకుండా అక్కడ నుండి వెళ్లి పోయారు. అదేవిధంగా రెండవ బృందం సేల్ టాక్స్ అధికారులు న్యూ వస్త్ర భారతి, వస్త్ర భారతి వస్త్ర దుకాణాల వైపు వెళ్లి తనిఖీలు నిర్వహించారు. వస్త్ర దుకాణాలలో ఇదే తరహా తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా అధికారుల రాకతో పలు బంగారు దుకాణాలు, వస్త్ర దుకాణాల యజమానులు షాప్‌లు మూసివేసి వెళ్లి పోయినట్లు తెలుస్తోంది. కాగా మదనపల్లి చెందిన టాక్స్ అధికారులు, స్థానిక అధికారులతో కలిసి ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చునట్లు తెలుస్తోంది.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దష్టిసారించండి

పీలేరు, డిసెంబరు 17 ప్రభాతవార్తః

ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దష్టి సారించాలని సర్పంచి హబీబ్‌బాషా అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ మెన్‌లతో సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్యంతో పాటు, మురుగునీటి కాలువలు కూడా శుభ్రం చేయాలన్నారు. పైపులైన్లు, లీకేజీలు, గేటువాల్ మరమ్మతుల పనులు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసి తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయవలెనన్నారు. ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ నౌషాద్, వార్డుమెంబర్లు విక్టరీ వెంకటరమణారెడ్డి, ఆబిద్, సాంబశివారెడ్డి, కాలేషా, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి పరిష్కారం

పీలేరు,డిసెంబరు 17 ప్రభాతవార్తః

రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపుతామని పీలేరు తహశీల్దారు భీమేశ్వరరావు అన్నారు. మంగళవారం పీలేరు మండలం కాకులారంపల్లె రైతు భరోసా కేంద్రంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతుల నుంచి మ్యూటేషన్, ఆర్‌ఓఆర్,ఒకరిపేరుపై ఉండాల్సిన భూములు మరొకరిపై ఆన్‌లైన్‌లో నమోదు కావడం తదితర సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు వచ్చాయన్నారు. వీటన్నింటిని క్షుణ్ణంగాపరిశీలించి 45 రోజుల్లో పరిష్కారం చూపుతామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి, చిన్న రడ్డెప్పరెడ్డి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

వీరపునాయునిపల్లి, డిసెంబరు 17, ప్రభాతవార్త :

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. గ్రామ సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, సర్వే అసిస్టెంట్ లకు, ఎనర్జీ అసిస్టెంట్‌లకు, వీఆర్వోలకు, వెటర్నరీ అసిస్టెంట్ లకు, మహిళా పోలిసులకు, అగ్రికల్చర్ అసిస్టెంట్ లకు, ఐ.సి.డి.యస్.ఉద్యోగులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు మండల పరిధిలో పనిచేయు ఉద్యోగులు, మరియు మండల స్థాయి అధికారులకు రెండురోజుల శిక్షణా కార్యక్రమము ప్రారంభించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు 9, వాటి సాధన నిమిత్తము సమాజములోని అన్ని వర్గాల ప్రజల సమన్వయముతో నే సాధ్యమని భావించి ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2030 నాటికి అలాగే 2047 నాటికి సాదించాల్సిన లక్ష్యాల పై శిక్షణా నార్థులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ. పులిరామ్ సింగ్, ఎంఈవో జాఫర్ సాదిక్ పాల్గొన్నారు. యం.ఓ.టి. నాగ భూషణ రెడ్డి, వెలుగు ఏ.పి.యం భాగ్యమ్మ, ఏ.పి.ఓ, యన్.ఆర్.జి.యస్ లక్ష్మినారాయణ శిక్షణ ఇచ్చారు.

## విద్యుత్ పొదుపుగా వాడితే పర్యావరణాన్ని కాపాడినట్లే

రాజంపేట అర్బన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

పదులు విద్యుత్తు పొదుపుగా ఉపయోగించాలని రాజంపేట డివిజన్ విద్యుత్ శాఖ ఈఈ ఎన్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. జాతీయ ఇంధనం పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రాజంపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం నుంచి పాత బస్టాండు, మార్కెట్, మెయిన్ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు సిబ్బందితో కలిసి ర్యాలీని నిర్వహించారు. విద్యుత్ వాడకంలో పొదుపు చాలా అవసరమని విద్యుత్ పొదుపు చేయడం వలన పర్యావరణాన్ని ఎంతగానో కాపాడవచ్చన్నారు. వినియోగం లేని చోట ఫ్యాన్, ఏసీలు గాని లైట్లు గాని స్విచ్ ఆఫ్ చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పొదుపు వారోత్సవాల్లో భాగంగా రాజంపేట డిఈ ఈ ఎం. సురేంద్రనాథ్, ఏఈ లు చంద్రశేఖర్, ఈశ్వర్ రాజు,జె ఈ లు దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి, కుమార్, సుమంత్, రవి, అకౌంట్స్ విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం..ప్రాణ దాతలుగా నిలుద్దాం

రాయచోటి డిసెంబర్ 17 ప్రభాతవార్త



నిన్న రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రమణమ్మ అను పేషెంట్‌కు అత్యవసరముగా రేర్ బ్లడ్ గ్రూప్ వీ రక్తము అవసరము కాగా తిరుమల అనిల్ కుమార్ చేత దీప బ్లడ్ బ్యాంక్‌లో రక్త దానం చేయించి పేషెంట్ బంధువలకు ఇవ్వడం జరిగిందని అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం రక్తదాత తిరుమల అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీవల్లి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రమణమ్మకు ఆపరేషన్ కోసం రక్తం అవసరము కాగా లయన్స్ క్లబ్‌ఆఫ్ రాయచోటి టౌన్ వాళ్లు నన్ను సంప్రదించిన వెంటనే నా తరపున నేను స్వచ్ఛందంగా దీప బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేయడం జరిగిందని అలాగే నేను గత 20 సంవత్సరాల నుంచి స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నానని, ప్రజలందరూ స్వచ్ఛందంగా వెళ్లి రక్తదానము చేసి రక్త కొరత లేకుండా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిలీగి కొ ఆర్డినేటర్ లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి,జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్, యం.మధు మోహన్,దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సీని అమలు చేయాలి

ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక డిమాండ్.



బద్వేలు అర్బన్ డిసెంబరు 17 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సిని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాదన విజయ కుమార్, జి.వెంకటసుబ్బారెడ్డి, పి.గోపాల్ రెడ్డి, ఎస్.ఓబుల్ రెడ్డి, ఎం.రవిశంకర్, సి.నరసింహారెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం బద్వేల్‌లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐదేళ్ళకొకసారి అమలు చేయాల్సిన పేరివిజన్‌ను అమలు చేయడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన పిఆర్సిలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అందుకు ప్రతిఫలంగానే గత ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలు నెరవేరతాయని, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని భావించి గత ఎన్నికలలో ఉద్యోగ, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించలేదన్నారు. పిఆర్సి కమిషన్‌ను నియమించి, పిఆర్సిని అమలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీ మేరకు 117 జీవోను రద్దు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకులంగా స్పందించకపోతే పోరు బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రమేష్ రాజా, ఎ.పి.సంజీవరెడ్డి, టి.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంటలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి

ఓబులవారిపల్లె, డిసెంబరు 17, ప్రభాతవార్త:



అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ రాష్ట్ర మరియు కకేంద్ర ప్రభుత్వాల సహకారంతో కాలానుగుణంగా వాతావరణంలో వచ్చే ప్రతికూల మార్పులతో పంట నష్టం వలన కలిగే ఆర్థిక నష్టాల నుంచి రైతులను ఆదుకునేందుకు మామిడి పంటను రబీ (2024-25) గాను పునర్వ్యస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద చేర్చడం జరిగిందని ఓబులవారిపల్లె మండల ఉద్యానశాఖాధికారి ఎం.భాస్కర్ తెలిపారు. అంతేకాకుండా గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యాన మరియు వ్యవసాయ సహాయకులు సహకారంతో మామిడి పంట ఇన్సూరెన్స్ గురించి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా మామిడి రైతులకు తెలపడంతో పాటు ఈ అవకాశాన్ని మామిడి ఒరైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీమా పొందేందుకు మీ దగ్గరలో ఉన్న బ్యాంక్/మీసేవా, బీమా కంపెనీ ద్వారా నియమించిన మధ్యవర్తులను కలవాలన్నారు. బబ్యాంకు ఖాతా, ఆధార్, భూమి పాస్‌పుస్తకం, పంట వేసిన ధ్రువీకరణ పత్రాలను బీమా చేసే అంశాల పత్రాలు అందజేయాలి. అకాల, అధిక వర్షపాతం, చీడపీడల వాతావరణం, ఉష్ణోగ్రతలో వ్యత్యాసం అధిక గాలి వేగం తదితర వాటి వల్ల బీమా వర్తిస్తుందన్నారు. మామిడి పంట ఎకరాకు బీమా మొత్తం రూ.45వేలు దీనికి గాను ఒరైతులు ఎకరాకు ప్రీమియం రూ.2250 చెల్లించాల్సి ఉంటుందన్నారు. మామిడి పంట బీమానమోదు చేసుకోవడానికి డిసెంబరు 31 చివరి తేదీ అన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించుకోవాలి

ఓబులవారిపల్లె, డిసెంబరు 17, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజా సమస్యలు రైతుకు సంబంధించిన భూ సమస్యలు రేషన్‌కార్డులు పక్కా గృహాలు తదితర సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ శ్రీధర్‌రావు సూచించారు. మంగళవారం ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు సర్పంచ్ సరస్వతి అధ్యక్షతన నిర్వహించారు. అన్ని విధాలా వీపీ వెంకటరెడ్డి వీపీ సుధాకర్‌రెడ్డిలు సమస్యలపైన స్పందించి ప్రజావినతులు స్వీకరించి తహపీల్దార్‌కు వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామ్మోహన్, మండల సర్వేయర్ నాగలక్ష్మి, పంచాయతీ సర్వేయర్ సుబ్రమణ్యంరెడ్డి, వీఆర్వోలు భాస్కర్, హరిబాబు, హరిప్రసాద్, చెరువు సంఘం అధ్యక్షులు వీపీ వెంకటొరెడ్డి, వీపీ సుధాకర్‌రెడ్డి, బీసీ శివారెడ్డి, ఎం.మల్లికార్జున, మహేశ్వర్‌రెడ్డి, పీవీ సుధాకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, వీసీ సుబ్రమణ్యంరెడ్డి, వీపీ రాజగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిప్పన వెంకటస్వామి, సుబ్రమణ్యంరెడ్డి, చౌడవరం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు 40 గంటల శిక్షణ

కడప లీగల్, డిసెంబరు 17, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి మరియు మీడియేషన్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశానుసారంగా గౌరవ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు మరియు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.ప్రవీణ్‌కుమార్ సూచనల మేరకు మిస్ బీనా దేవరాజ్, రిసోర్స్ పర్సన్/ట్రైనర్, కర్ణాటక డా.ఎస్.పద్మ, రీసోర్స్ పర్సన్ తమిళనాడు వారు న్యాయ సేవాదన్ కడప నందు మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తిత్వం లాయర్ల పాత్ర మరియు రాజీ నియమాలు, కమ్యూనికేషన్ నిర్వచనం, ప్రక్రియ ప్రభావంతమైన కమ్యూనికేషన్ ప్రయోజనాలు, కమ్యూనికేషన్ రకాలు కమ్యూనికేషన్ మోడ్లు, మధ్యవర్తించడంలో కమ్యూనికేషన్ రోల్‌ప్లే కమ్యూనికేషన్ స్కిల్స్, యాక్టివ్ రీజనింగ్ పారాపరేషన్ సంగ్రహించడం తటస్తరీ ప్రేమింగ్ ఎజెండాను సెట్ చేయడం, బాడీ లాంగ్వేజ్ సంబంధించి ప్రశ్నలు, నెగోసియేషన్‌పై చర్చలు, పోటీ సహకారం చర్చల నైపుణ్యాలు చర్చలకు అడ్డంకులు ప్రభావంతమైన మరి అవసరమైన సంధానకర్త చర్చలలో మధ్యవర్తి పాత్ర అవగాహన మరియు ఎనిర్వహణ, పొజిషనల్ డిస్ట్రిబ్యూటీవ్ ఇంటిగ్రేటీవ్ ఇంట్రెస్ట్ ఆధారంగా అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 137అర్జీలు

చిన్నమండెం డిసెంబర్ 6ప్రబాతవార్త:



భూసమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మంగళవారం దేవగుడిపల్లి సచివాలయంలో జరిగిన సదస్సులో 137అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలపై13 ,పింఛన్లు 64, హౌసింగ్ 26, రైస్ కార్డుల కొరకు 32, హెల్త్ కార్డు 1, డ్రైన్ నిర్మాణం కొరకు 1 దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరకాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చంద్రానాయక్ విఆర్ఓ శ్రవణ్ కుమార్, సర్వేయర్ శ్యామల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పంట నమోదు చేయించుకోవాలి

చిన్నమండెం డిసెంబరు 17 ప్రభాతవార్త:,



రైతులు తాము సాగుచేసిన ప్రతి పంటను తప్పకుండా ఆర్బికేలో పంట నమోదు చేయించు కోవాలని డిఏఓ చంద్రా నాయక్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండలంలోని దేవగుడిపల్లే గ్రామంలో పంటలను పరిశీలించారు. ఈ సందర్బంగ ఆయన రైతులతో మాట్లాడారు. ప్రతి రైతు తాము సాగుచేసిన పంటను తప్పకుండా నమోదు చేసుకుంటేనే ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం వస్తుందన్నారు. ప్రతి పంటను నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యంపిఈఓ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కింగ్ మేరకే కాలువ పనులు చేస్తాం

ప్రొద్దుటూరు డిసెంబర్ 17 ప్రభాతవార్త



మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని పొద్దుటూరు కొత్త బస్టాండ్ నుండి మైదుకూరు రోడ్డుకు ఇరువైపులా కాలువల నిర్మాణం రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారుల మార్కింగ్ మేరకే కాలువ విస్తరణ పనులు పూర్తి చేస్తామని కొత్తపల్లె సర్పంచు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి ఆదేశానుసారం రోడ్ల విస్తరణ మరియు కాలువల నిర్మాణం అధికారుల మార్కింగ్ మేరకు పనులు ప్రారంభించామన్నారు. పనులు పర్యవేక్షించేందుకు ఏనాడూ రాని రోడ్లు భవనాల శాఖ డి ఈ పనులు ఆపేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో మైదుకూరు రోడ్డులో నెలకొని ఉన్న గుంతలను పూడ్చేందుకు ఎన్నోసార్లు డి ఈ ని కలిసినా చర్యలు తీసుకోలేదని అన్నారు. మైదుకూరు రోడ్డులో కాలువల నిర్మాణం ప్రజాభిప్రాయం మేరకు అలాగే అధికారుల మార్కింగ్ మేరకే పనులు చేశామని తెలిపారు ఇప్పటికైనా అధికారులు మరోసారి మార్కుకి వేసి వారి ఆదేశాల మేరకే కాల్వ పనులు పూర్తి చేస్తామన్నారు.

## బాలికల భవిష్యత్‌కు కిశోరి వికాసం




వాల్మీకిపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

కిశోరి వికాసం బాలికల బంగారు భవిష్యత్ కు పునాదిలాంటిదని సిడిపిఒ భారతి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ భవనంలో కిశోరి వికాసం కార్యక్రమం సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ కిశోరి వికాసం పునఃప్రారంభం రాష్ట్రంలోని ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ చక్కటి అవకాశమన్నారు. కిశోరి బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. నిర్దేశించిన వయస్సులో వివాహాలు జరిపించాలని, లేదంటే ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తుతాయన్నారు. బడి బయట పిల్లలను గుర్తించి వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేసి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మనోహర రాజు, సూపర్‌వైజర్లు రోహిణి, అరుంధతి, సర్తాజ్‌బేగం, ఎపిఎం సునీల్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 20న రాజంపేట, మదనపల్లిలో ఉద్యోగా మేళాలు

రాజంపేట అర్బన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ,సీడాప్ ,జిల్లా ఉపాది కార్యాలయం యొక్క సంయుక్త ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, మదనపల్లిలలో ఉద్యోగామేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి దాసరి నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగామేళలు ఈ నెల 20వ (శుక్రవారం) తేదిన రాజంపేట గవెర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో, మదనపల్లి గవెర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగమేళలో ఏస్‌బిఐ లైఫ్, ఐసీఐసీఐ బ్యాంకు, ఏ యు స్మాల్ ఫినాన్స్ బ్యాంకు, ముతూట్ ఫినాన్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సు రెన్సు తదితర కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. జిల్లాలోని ఆసక్తి, ఉన్నటువంటి యువతీ యువకులు ఈ క్రింది ఉద్యోగామెళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరములకు మదనపల్లి నవీన్ కుమార్ 9553202509, భరత్‌కుమార్ 6301612761, రాజంపేట 9603770097 సుదీర్ కుమార్ , 9603770097 , పెంచలయ్య 9618655759, ప్లేస్ మెంట్ ఆఫీసర్ వెంకటేష్ 8897776368 సంప్రదించాలని కోరారు.

## గణిత ప్రతిభ పరీక్ష

రాయచోటి, డిసెంబర్ 17ప్రభాత వార్త

శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని రాయచోటి పట్టణంలోని కొత్తపేటలో ఉన్న శ్రీనివాస డిగ్రీ కళాశాల నందు 3 నెల 22వ తేదిన శ్రీ అయ్యప్ప సేవా సొసైటీ ఆధ్వర్యంలో గణిత ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు అయ్యప్ప సేవా సొసైటీ అధ్యక్షులు బసిరెడ్డి, ప్రధాన కమిటీ సభ్యులు తెలియజేశారు. మంగళవారం మణికంఠ గిరి మీద ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నందు వారు అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5,6,7,8, తరగతుల విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తరగతుల వారీగా బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. తరగతుల వారీగా మొదటి రూ 20 వేలు, ద్వితీయ రూ 10 వేలు, తృతీయ రూ 5 వేలు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 9177649784, 9440967988, 9849230243 నెంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలని ఈసీ మెంబర్ సురేష్ నాయుడు, ట్రెజరర్ మల్లన్న తెలియజేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించడానికి విద్యార్థులలో చైతన్యం తీసుకొచ్చి వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.



## నీటిపారుదలశాఖ ఏఈ ఎక్కడ

పుల్లంపేట :డిసెంబర్ 17 ( ప్రభాతవార్త)



పుల్లంపేటలో నీటిపారుదల శాఖకు సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్ ఎవరు ఎక్కడ ఉంటాడు అని మండల ప్రజలు సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇటీవల వారం క్రితం నీటిపారుదలశాఖలో జరిగిన చెరువు సంఘం ఎన్నికలలో సమాచారం కోసం అసిస్టెంట్ ఇంజనీరు గురించి రైల్వేకోడూరులో సంబంధిత డిప్యూటీ ఇంజనీర్ యాదవ్‌ను ప్రభాతవార్తఫోను ద్వారా అడగటం జరిగింది. వెంటనే స్పందించి న డిప్యూటీ ఇంజనీర్ 9701996025 నెంబర్ ఇచ్చి సమాచారం తెలుసుకోమని చెప్పడం జరిగింది. ఆ సెల్‌నెంబర్‌కు ఫోన్ చేసి నీటి సంఘం ఎన్నికల సమాచారం గురించి అడగగా తాను నీటి సంఘాల ఎన్నికలకు మాత్రమే అసిస్టెంట్ ఇంజనీర్ అని పుల్లంపేట మండలానికి నాయక్ అని ఇంకొక అసిస్టెంట్ ఇంజనీర్ ఉన్నాడని ఆయన చెప్పడం జరిగింది. ఆ తర్వాత ఎన్నికలకు సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్ అని చెప్పిన అధికారికి చెరువు సంఘం ఎన్నికలు జరిగిన సంబంధించిన విషయాలు గురించి అడగడానికి ప్రభాతవార్త ఎన్నిసార్లు ఫోన్ చేసిన, మెసేజ్ పెట్టిన స్పందించిన దాఖలాలు లేవు. ఎన్నికలు పూర్తయిపోయాయి ఇప్పుడు పుల్లంపేట మండలానికి రెగ్యులర్ ఏఈ ఎవరు అనేది మండల ప్రజల ప్రశ్న. మా పుల్లంపేట మండలంలో బైపాస్ లో బస్టాండ్‌కు సమీపంలో నీటిపారుదల శాఖకు సంబంధించిన ఏఈ కార్యాలయం ఉంది. ఆ కార్యాలయానికి తాళాలుతీసే నాథుడు లేక భవనం శిథిలావస్థకు చేరుకుంటుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా ఉన్నతాధికారులు పుల్లంపేటకు రెగ్యులర్ అసిస్టెంట్ ఇంజనీర్లు నియమించి పుల్లంపేట మండలంలో విధులు నిర్వహించే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ క్యాంపులు

సుండుపల్లె, డిసెంబర్17, ప్రభాతవార్త:

ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ స్థానిక తాసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో డిసెంబర్ 3, 4వారాల్లోక్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ తెలిపారు. మంగళవారం నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించనున్నారు. డిసెంబర్ 26 నుంచి 28 వరకు మరోసారి అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## అయ్యప్ప, గోవింద మాలదారులకు అన్నదానం



సుండుపల్లె,డిసెంబర్ 17,ప్రభాతవార్త:

మండలంలోని విరూపాక్షాలయంలో గోవింద మాలదారులు అయ్యప్ప మాలాదారులకు మాధురి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రేపన సుధాకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కఠోర దీక్షలో ఉంటున్న మాలదారులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం గొప్ప పుణ్యకార్యమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డయ్య రాజు, గోవింద మాలాజాలు తదితరులు పాల్గొన్నారు.

## యంత్ర పరికరాల కోసం కృషి చేయండి

మైదుకూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:



మైదుకూరు పట్టణ రైతు సేవా సమితి అధ్యక్షుడు ఏ.వి. రమణ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్‌గా ఎన్నికైన యాపరాల చిన్నకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు ఘనంగా ఉన్న ప్రస్తుత సమాజంలో వైద్యం అంటే ప్రతి చిన్న జబ్బుకు ఈసీ, ఎక్స్ రే, స్కానింగ్, ఎంఆర్ఐ యంత్ర పరికరాల ద్వారా వచ్చిన ఫోటో,కాపీ లే ప్రథమ చికిత్సకు అవసరం. పేద, మధ్య తరగతి ప్రజలు ప్రొద్దుటూరు,కడప రిమ్స్ వంటి ప్రభుత్వ ఆసుపత్రులకు ఈ ప్రాంత ప్రజలు దూర ప్రయాణం చేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున త్వరితగతిన మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ యంత్ర పరికరాలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలతో ప్రజలకు వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంజీవ రాయుడు, నరసింహ, రామ్మోహన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్‌కమిటీ అధ్యక్షులుగా సుబ్బరాయుడు

మైదుకూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:



పట్టణ సాయినాథపురం ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మైదుకూరు మండల పెన్షనర్స్ సమావేశము జరిగింది. ఈ సందర్భంగా మైదుకూరు మండల పెన్షనర్స్ కమిటీ నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా సమావేశము ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చిగురుపాటి సుబ్బరాయుడు,ప్రధాన కార్యదర్శి ఏ.వెంకటరమణయ్య, ఉపాధ్యక్షులు పి.సుబ్బారెడ్డి, కార్యదర్శి బి.సుబ్బారాయుడు, కోశాధికారి యం.రామాంజనేయరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎన్.కృష్ణారెడ్డి,పి. ఖాజా హుస్సేన్, బి.రామకృష్ణారెడ్డి, యం.ఓబుల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా యం.సాంబశివారెడ్డి, వైవి చలమయ్యలను ఎన్నుకున్నారు.

## అర్జీలు తక్షణమే పరిస్కరించాలి

సుండుపల్లి, డిసెంబర్ 17,ప్రభాతవార్త:



మండలంలోని రాయవరం గ్రామ సచివాలయం నందు జరిగినటువంటి రెవిన్యూ సదస్సులో చాలా కాలం నుండి పెండింగ్‌లో ఉన్న సమస్యలు సత్వరమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చేస్తుందని మండల ప్రత్యేక అధికారి జయరాముడు తెలిపారు. అనంతరం మండల తహసీల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులో వచ్చిన సమస్యలు 45 రోజులలో పరిష్కరించేదిశగా చర్యలు తీసుకొంటున్నామని, దాదాపుగా 250 పైగా ప్రజలు వచ్చారని తహసీల్దార్ దైవాధీనం తెలియజేసారు. రాయవరం సర్పంచ్ షరీఫ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులు ప్రజలు సద్వినియోగం చేసుకువాలనికోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయరాముడు, తహసీల్దార్ దైవాదీనం రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు నాయక్,మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, విఆర్ఓ పవన్ కళ్యాణ్ నాయక్, మండల తెలుగుదేశం నాయకుడు రాయవరం రఫీక్, రాయవరం సర్పంచ్ షరీఫ్.జనసేన నాయకుడు రామశ్రీవాస్, ఆకుల శివ., రెవెన్యూ. సచివాలయం సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

## కుమ్ములాటలు మాని అభివృద్ధిపైన ద్యాస పెట్టండి

సుండుపల్లి, డిసెంబర్17,ప్రభాతవార్త:



కూటమి నాయకులు కుమ్ములాటలు వీడి ప్రజాభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ధ్యాస పెట్టాలని అప్పుడే మండలం అన్ని విధాల అభివృద్ధి బాటలో పయనిస్తుందని అలా కాక ఇన్చార్జ్ నేనంటే నేను అనే ధోరణిలో కుమ్ములాడుకుంటే మండల ప్రజల పరిస్థితి అదోగతి పాలవుతుందని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాగుల భాస్కర్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నుండి సుండుపల్లి కి రావాలంటే 2 గంటలు పడుతుందని, ఎటు చూసిన రోడ్డు రిపేరులో దర్శనం ఇస్తున్నాయని ఇకనైనా పాలకులు వర్గ విభేదాలు మాని అభివృద్దిని చూపించండని ఎద్దేవా వేశారు. సుండుపల్లి నుండి పించ పోవాలన్న సుమారు 1గంట సమయం పడుతుంది అని తెలియజేసారు. కుమ్ములాటల వీడి ప్రజా అభివృద్ధిపై ధ్యాస పెట్టాలని హితోపలికారు.

# గ్రామీణ నేపథ్యం నగరంలో ధనుర్మాసం వైభవం



కొలిమి వీధిలో నగర సంకీర్తన దృశ్యం



రామాలయంలో సీతారామ లక్ష్మణ మూల విరాట్‌లు

**రాజంపేట అర్బన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

పట్టణ నడిపొద్దున ఈ వీధి ఉంది. అంతా గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారే. ప్రధానంగా ఆధ్యాత్మిక కార్యక్రమంలో దాదాపు అందరూ భాగస్వాములు అవుతారు. అందుకే పెద్ద పెద్ద ఆలయాల్లో జరిగే ధనుర్మాస పూజలు ఇక్కడ ప్రతిరోజు ఒక మాసం పాటు ఘనంగా నిర్వహిస్తారంటే ఎంతగా ఆధ్యాత్మిక భాగస్వామ్యం ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రతిరోజు తెల్లవారుజామునే విష్ణు సహస్రనామంతో ప్రారంభమయ్యే ఈ వీధి సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలుపుతారు. ఇంతకు ఈ వీధి ఎక్కడో తెలుసా రాజంపేట పట్టణం కొలిమి వీధి. చిన్న రామాలయమైన ఇక్కడ ఆధ్యాత్మిక వైభవం ఘనంగా కనిపిస్తుంది. ధనుర్మాస పూజల్లో భాగంగా ప్రతిరోజు తెల్లవారు జామున సుప్రభాతం వినిపిస్తారు. అనంతరం భక్తులు వీధి అంతా నగర సంకీర్తన చేస్తారు. ఏదో ఒక వాయిద్యంతో పాటలు వినిపిస్తూ నగర సంకీర్తన చేస్తారు. ప్రతి ఇంటి ముందు వెళతారు. నగర సంకీర్తన అనంతరం ధనుర్మాస పూజలో భాగంగా సీతారామ లక్ష్మణులకు ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహిస్తారు. ప్రతిరోజు అభిషేకం ఇక్కడ నిర్వహించడం ఆనవాయితీ. అందుకే భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. నగర సంకీర్తన, అభిషేకాలలో దొంక సూరి, చలువాది రంగస్వామి, ఓడేటి నాగరాజా, చలపతి, శ్రీ శెట్టి శివయ్య, అడపాల శ్రీనివాసులు, చినబాబు, శ్రీదేవి, రమణయ్యశెట్టి, తదితర భక్తులు పాల్గొంటారు.

## పట్ట పగలే పట్టణంలో దొంగల భీభత్సం....

# మహిళలకు కరువైన రక్షణ

**రాజంపేట, డిసెంబర్,17, ప్రభాతవార్త**



పట్టపగలే పట్టణంలో, దొంగల భీభత్సం ఎక్కువైంది. పట్టణంలోని అన్ని వీధులు, రహదారులు ఇసుక వేస్తే రాలని విధంగా అన్ని రకాల వాహనాలు, ప్రజలు అనుక్షణం రద్దీ గా తిరుగు తుం టారు. పోలీసులు కూడా రైల్వే స్టేషన్లు, బ స్టాండు రోడ్లలో ట్రాఫిక్ ను నియంత్రిస్తూ, రోడ్ల పైన తిరుగుతూ ఉంటారు. అలాంటి ప్రజలు తిరిగే రోడ్ల పైనే మహిళలకు పట్టపగలే రక్షణ కరువైందని అంటే ఇక వంటరిగా మహిళలు తిరగాలంటే పరిస్థితులు ఎంత దారునంగా ఉంటాయో మంగళవారం రాజంపేట పట్టణంలో దారిన పోయే ఇద్దరి మహిళలపైచైన్ స్నాకర్లుచేసిన అఘాయిత్యాలు లాక్కెళ్లి న మహిళల మెడలోని బంగారు ఆభరణాలే ఇందుకు సాక్ష్యం. వివరాల లోకి వెళితే రాజంపేట పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఓ ప్రవేట్ చిట్స్‌లో పనిచేస్తున్న మహిళా నూనివారిపల్లిలోని ఆమె ఇంటి నుంచి మంగళవారం ఉద్యోగ రిత్యా చిట్స్ ఆఫీస్‌కు పోతుండగా రాఘవేంద్ర స్టోర్ వద్ద ఓ దుండగుడు మహిళ మెడలోని గొలుసును లాక్కెళ్ళే ప్రయత్నం చేయగా మహిళ గొలుసును గెట్టిగా పట్టుకోవడం తో గొలుసు తెగిపోయి మెడకు గాయమైనది. ఉదయం ఇలా జరిగితే మంగళవారం సాయంత్రం రాజంపేట పట్టణంలోని బోయినపల్లిలో చైన్ స్నాచర్లు హాల్ చల్ చేసి భీభత్సం సృష్టించి మహిళ మెడలోని నాలుగు తులాల బంగారు దండను లాక్కెళ్లారు. వీరిని పట్టుకునేందుకు స్థానికులు ప్రయత్నం చేసిన ప్రయోజనం లేకపోయినట్లు తెలిసింది. దొంగల బెడదతో మహిళలుపట్ట పగలే రోడ్ల పై బిక్కు బిక్కుమంటు తిరగవలసి వస్తోందనికొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహిళలు ఆవేదన వ్యకం చేస్తున్నారు. మహిళలు రాత్రి సమయాలలో ఒంటరిగా తిరిగినప్పుడే అసలైన స్వతంత్రం వచ్చినట్లు అంటారు. రాత్రి సమయాలలో ఒంటరిగా తిరగడం దేవుడు ఎరుక పట్టపగలే మహిళలు ఒంటరిగా తిరగలేక పోతున్నామని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు నిఘా పెంచి గొలుసు దొంగల బారి నుండి రక్షణ కలిపించాలని మహిళలు కోరుతున్నారు.

## ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం పీలేరు చైర్మన్‌గా మహబూబ్ బాష

**పీలేరు డిసెంబర్ 17 ప్రభాతవార్త :**



ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (గ్రా) (జిహెచ్ఆర్ఎఏ) పీలేరు నియోజకవర్గం అధ్యక్షులుగా పీలేరుకు చెందిన ఎస్. మహబూబ్ బాష నియమితులయ్యారు. జిహెచ్ఆర్ఏఏ జాతీయ చైర్మన్ కాసల కోనయ్య ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి పత్తిపాటి సురేష్ కుమార్, రాష్ట్ర చైర్మన్ భువనగిరి వెంకట గణేష్ లు తిరుపతి జిల్లా చైర్మన్ జూపల్లి రవికుమార్ అధ్యక్షతన తిరుపతిలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (గ్రా) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరుకు చెందిన ఎస్ మహబూబ్ బాష ను అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గ చైర్మన్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం మహబూబ్ బాషా పీలేరులో మీడియాకు తన నియామక వివరాలను తెలియజేశారు. తిరుపతి జిల్లా చైర్మన్ జూపల్లి రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (గ్రా) పీలేరు నియోజకవర్గం చైర్మన్ గా నియమితులైన మహబూబ్ బాషను మన (గ్రా) సభ్యులందరూ సాదరంగా ఆహ్వానించి, వారిని అభినందనలు తెలియజేద్దామని అన్నారు.

## ఐదో రోజు రాఘవరెడ్డి విచారించిన పోలీసులు

**పులివెందుల, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డిని మంగళవారం పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలీసులు విచారించారు. నాలుగు రోజులపాటు కడప క్రైమ్ బ్రాంచ్ పోలీస్ స్టేషన్ నందు పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. వర్రా రవీంద్రారెడ్డి కేసులో రాఘవరెడ్డి ఏ 20 గా వున్నారు. పోలీసుల విచారణలో వర్రా కీలక విషయాలు వెల్లడించిన విషయం విధితమే. ఎం.పి వై.ఎస్ అవినాష్ రెడ్డి చెబుతుంటే దానిని పి.ఏ డైరీలో రాసుకున్నారని వర్ర విచారణలో వెల్లడించారు. పోలీసుల అడిగిన ప్రశ్నలకు రాఘవరెడ్డి సమాధానం చెప్పకుండా విచారణకు సహకరించకపోవడంతో మరో మారు విచారణ చేపట్టారు. వాస్తవాలు వెల్లడించే వరకు విచారణ చేపడతామని పోలీసులు తెలిపారు. విచారణ అనంతరం రాఘవరెడ్డి మాట్లాడుతూ పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం జరిగిందని ఈనెల 21వ తేదీ న కడప క్రైమ్ బ్రాంచ్ పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరుకావాలని 41 ఏ నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.

## అభయ ఆంజనేయ స్వామికి విశేష పూజలు

**బద్వేల్ అర్బన్, డిసెంబర్ 17 ,ప్రభాతవార్త**

పట్టణంలోని సిద్దవటం రోడ్డు లో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ అంజనేయ స్వామి దేవాలయంలో మార్గశిర మాసం మూడవ మంగళవారం పురస్కరించుకుని పూజారి వీరేశచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూర అర్చన పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉభయ దాతలైన మండల వేణు రామ కృష్ణ , సతీమణి శ్రీ దేవి, బైసాని శివ శంకర్ రెడ్డి సతీమణి సురేఖ కుటుంబ సభ్యులకు పూజారి ప్రసాదాలు అందజేశారు.



## డిస్ట్రిబ్యూటరీ చేర్మేన్‌గా ధనిరెడ్డి రామచంద్రారెడ్డి

**రాజుపాళె,డిశంబరు17,ప్రభాతవార్త.**



కె.సి కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటి చేర్మేన్‌గా ధనిరెడ్డి రామచంద్రారెడ్డిని మంగళవారం ప్రొద్దుటూరు లోని కెసి కాలువ నీటి పారుదలశాఖ కార్యాలయంలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి హరిబాబు డిప్యూటి సూపర్‌డెంట్ ఆప్ ఇంజనీరు,అస్టింట్ ఎన్నికల అధికారి చంద్రశేఖర్‌రెడ్డి డి.ఇలు డిస్ట్రిబ్యూటరీ కమిటి చేర్మేన్ కమిటి ఎన్నికలను నిర్వహించారు.ఈఎన్నికలలో కొర్రపాడు సాగునీటి సంఘం అధ్యక్షులు ధనిరెడ్డి రామచంద్రారెడ్డిని డిసి11 డిస్ట్రిబ్యూటరీ కమిటీ చేర్మేన్‌గా చాపాడు కాలువ క్రింద ఉన్న 6 సాగునీటి సంఘాల అధ్యక్షులు అందరు కలిసి ఎకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది. దీంతోపాటు వైస్‌చేర్మేన్‌గా ఉప్పరపల్లె సాగునీటి సంఘం అధ్యక్షులు యన్.లక్ష్మీనారాయణరెడ్డిని ఎన్నుకున్నారు.ఈసందర్బంగా వారిని పలువురు టిడిపి నాయకులు కలిసి అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యమంలో మాజీ జడ్‌పిటిసి సభ్యులుటి.హహేశ్వరరెడ్డి,కె.సంజీవరెడ్డి, క్రిష్ణారెడ్డి,బాషా, కొట్టాల జగన్, సుధాకరరెడ్డి, శివారెడ్డి, ఏఇ గురుమోహన్‌రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## డిస్ట్రిబ్యూటరీ చేర్మేన్‌గా జయరామిరెడ్డి ఎకగ్రీవం

**రాజుపాళెం,డిశంబరు17,ప్రభాతవార్త.**



మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యలయంలో మంగళవారం జరిగిన మైలవరం డిస్ట్రిబ్యూటరీ కమిటి చేర్మేన్ ఎన్నికలలో చేర్మేన్‌గా బూతూరు వెంకటజయరామిరెడ్డిని,వైస్ చేర్మేన్ ఎద్దుల ప్రభాకరరెడ్డిని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరు ఇరువురు చేర్మేన్ కొర్రపాడు సాగునీటి సంఘం అధ్యక్షులుగా,వైస్ చేర్మేన్ పెద్దశెట్టిపల్లె సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైనవారు. మైలవరం ఉత్తరకాలువ డిసి2 క్రింద ఉన్న ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని 10 నీటి సంఘాల అధ్యక్షులు కలిసి డిస్ట్రిబ్యూటరీ కమిటి చేర్మేన్, వైస్ చేర్మేన్‌లను ఎన్నుకున్నారు. ఈఎన్నికల అధికారిగా యస్.సి. రామునాయక్ ఎక్సుక్యూటివ్ ఇంజనీరు.అసిస్టెంట్ ఎన్నికల అధికారి మద్దిలేటి డి.ఇలు ఎన్నికలను నిర్వహించారు. కమిటి చేర్మేన్,వైస్ చేర్మేన్‌లను నియోజకవర్గంలోని పలువురుటిడిపి నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి టి.మహేశ్వరరెడ్డి,శంకరాపురం ప్రసాదరెడ్డి, వెంకటరామిరెడ్డి, క్రిష్ణారెడ్డి,డిప్యూటి తాసిల్దార్ మనోహర్‌రెడ్డి,ఏఇ హనుమంతరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ర్యాలీ



**బద్వేలు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం సేవ్ ఇండియా- స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, లేకపోతే ఎన్నో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే నిర్దేశిత వయస్సు లేని పిల్లలకు మోటారు వాహనాలు ఇవ్వరాదని, వారు అతివేగంగా ప్రయాణిస్తూ వారితో పాటు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తారన్నారు. అలాగే అనుకోని ప్రమాదాలు ఏవైనా జరిగినా తల్లిదండ్రులు ఎంతో బాధపడాల్సి వస్తుందన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పట్టించుకోక ఇష్టమొచ్చిన రీతిలో వాహనాలు నడిపినట్లయితే సంబంధిత అధికారులు చర్యలు చేపడతారని సూచించారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంపై పాఠశాల ఏజీఎం రమణయ్య హర్షం వ్యక్తం చేశారు.

## సర్పంచ్ మున్నీర్ బాషా ఆధ్వర్యంలో

# టిడిపి సభ్యత్వ నమోదు

**రామాపురం: డిసెంబర్ 17 ప్రభాతవార్త**

రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలోని సరస్వతి పల్లి గ్రామ సర్పంచ్ షేక్ మున్నీర్ భాష. చెన్నూరు అన్నయ్య. ఐటీడీపి చెన్నూరు బాబులు ఆధ్వర్యంలో మంగళవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వానికి వంద రూపాయలు చెల్లిస్తే ఏదైనా ఆ కుటుంబంలో ప్రమాదం సంభవిస్తే ఆ కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు టిడిపి కార్యాలయం నుంచి పొందవచ్చునన్నారు. పోలింగ్ బూతు నెంబర్ 53 లో సరస్వతి పల్లి పంచాయతీలోని 600 మంది పైగా టిడిపి సభ్యత్వం నమోదు చేయడం చాలా సంతోషంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కదిరప్ప నాయుడు జాఫర్ వల్లి. సుబ్బనారాయణ. సంజీవ. కేశవులు. ఆదినారాయణ. పెంచలయ్య. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



**తొండూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త :**

గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని తహసీల్దార్ బి రామచంద్రుడు అన్నారు. మంగళవారం మండలంలోని బూచుపల్లి రైతు భరోసా కేంద్రంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూముల కొలతలు,పట్టాదారు పాసు పుస్తకాలు,ఆన్లైన్ లో భూములు ఎక్కించుట,భూసర్వేలు తదితర వాటిపై అర్జీలను రైతులు సమర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు ఇచ్చిన అర్జీలను ఆన్లైన్లో ఎక్కించి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటీ రాజేశ్వరి, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ రెడ్డి, మండల సర్వేయరు రాఘవేంద్ర, ఆర్ఐ ఏసోబు, విఆర్ఓ నాగరాజు, రైతులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు



**గాలివీడు, డిసెంబర్ 17(ప్రభాతవార్త):**

రైతులు సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఎల్ పల్లి వ్యవసాయ శాఖ ఏడీఏ జయరాణి సూచించారు. మండలంలోని గోరాన్‌చెరువు ఎగువగొట్టివీడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఏడీఏ జయరాణి ఏఓ గౌతమిలు పాల్గొని ఇటీవల కురిసిన వర్షాలతో పంట పొలాలను రక్షించుకునేందుకు నీరు బయటకు పంపాలని సూచించారు. వరి పైరు పెరుగుదలకు వేరుశనగ పంట అధిక దిగుబడులు సాధించడానికి కావాల్సిన ఎరువులు, మందులు పిచికారి వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంటలు వేసుకుని మొదలు పంట నూర్పులు చేసేంతవరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులపై దృష్టి సారించాలని తద్వారా వేసిన పంటలలో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం వారంలో ప్రతి మంగళ, బుధవారాలలో ప్రతి గ్రామంలో పొలాలను సందర్శించి రైతులకు యాజమాన్య పద్ధతుల గురించి వివరిస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ సిబ్బంది సూచనలు, సలహాలు రైతులు తప్పక పాటించాలని వారు పేర్కొన్నారు.

## ప్రధానోపాధ్యాయులతో సమీక్ష

**రైల్వేకోడూరు డిసెంబర్ 16 ప్రభాత వార్త:**



రైల్వే కోడూరు పట్టణం లోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు ఎంఈఓ 2 సుందర బాబు ఆధ్వర్యం లో ఉప విద్యాశాఖ అధికారి శివప్రకాశ్ రెడ్డి మండలం లోని ప్రధాన ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్య సంబంధిత ముఖ్య అంశాలపై ఆయన ప్రధానోపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పనితీరు ఉపాధ్యాయుల పనితీరును ఆయన తెలుసుకున్నారు. విద్యార్థులలో నైపుణ్యత వెలికి తీసే విధంగా ప్రధానోపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు విద్యార్థుల హాజరు పట్టిక మధ్యాహ్న భోజనము తదితర అంశాలపై సంబంధిత ఉపాధ్యాయులు చక్కటి విద్యా బోధనతో పనిచేయాలని సూచించారు. రానున్నది పరీక్షల సమయమని విద్యార్థులను ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారానే భూ సమస్యలు పరిష్కారం



**లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 17 ప్రభాతవార్త**

రెవెన్యూ సదస్సుల ద్వారానే భూ సమస్యలు పరిష్కారమవుతాయని మండల తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లి టౌన్ పరిధిలోని భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సు ద్వారా అర్జీలను స్వీకరించారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. మీ భూమి మీ హక్కు కార్యక్రమం క్రింద జనవరి 8 వ తారీకు వరకు సదస్సులు ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో ఫ్రీ హోల్డ్, మ్యుటేషన్, 22ఏ, డీ.కే.టి. రీ సర్వే లాంటి సమస్యలు రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, మండల సర్వేయర్ మదన్మోహన్, బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామరాజు, టిడిపి నాయకులు షేక్.ఆరీఫుల్లా, డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్, ముక్తార్ అహ్మద్, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక చట్టం అమలు చేయాలి

**లక్కిరెడ్డిపల్లె: డిశంబరు 17, ప్రభాతవార్త**

మానవ అక్రమ రవాణపై ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకొచ్చి చట్టాన్ని అమలుపరచాలని లక్కిరెడ్డిపల్లె ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సచివాలయంలో అంగన్వాడి వర్కర్లకు కిషోర్వికాసం పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమే మాట్లాడుతూ, కిషోర్ బాలికలకు విద్య,ఆరోగ్యం, పరిశుభ్రతలపై అవగాహన కల్పించాలన్నారు. చదువుకొని కాలిగా ఉండకుండా వృత్తినైపుణ్యాల గురించి తెలియజేయాలన్నారు. ఎంపిడిఓ రెడ్డెయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలల్లో చాలమంది అక్షరాస్యతపై అవగాహన లేక చిన్న వయస్సులోనే భాల్యవివాహాలు చేస్తున్నారని భాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు.వీటిని గ్రామ హిళాపోలీసులు అంగన్వాడి కార్యకర్తలు అరికట్టాలన్నారు.అక్షరాస్యతపై అవగాహన కల్పించి ప్రతి బాలిక చదువుకొనేట్లు చూడాలన్నారు. బాలికలు చదువుకోవడానికి ప్రభుత్వాలు ప్రత్యేక పాఠశాలలు కస్తూరిగాంధీ.అంబేడ్కర్ గురుకల మహిళా కాలేజిలు ఎన్నో ఉన్నాయని ప్రతి బాలిక చదువుకోవచ్చున్నారు. అంగన్వాడీలు గ్రామీణులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చక్రేనాయక్, సూపర్వేజర్లు, దాద్ బి తులసమ్మ, లక్ష్మి, వైద్యసిబ్బంది, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.



## వైభవంగా సీతారాముల కళ్యాణం



**వాల్మీకిపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

వాల్మీకిక్షేత్రంలోని శ్రీ పట్టాభి రామాలయంలో మంగళవారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, ఆలయంలోని మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాల సేవలతో ప్రత్యేక పూజలు జరిగాయి. భోగోత్సవ మూర్తులైన సీతారాములకు స్నపనతిరుమంజనం గావించారు. అనంతరం నూతన వధువరులైన సీతారాములను మామిడి తోరణాలు, పుష్పాలంకరణలతో సుందరంగా ముస్తాబుచేసిన ఆలయంలోని కల్యాణవేదికపై ఆశీనులు చేశారు. మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణలు, విశేష భక్తజనం నడుమ కల్యాణోత్సవం కన్నుల పండుగగా సాగింది. చివరగా హోమాది కార్యక్రమాలు, పూర్ణాహుతితో వేడుకలు ముగిశాయి. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అధికారి క్రిష్ణమూర్తి, నాగరాజ, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం



**వేంపల్లి, డిసెంబరు 17, ప్రభాతవార్త :**

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశముల మీద వేంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం నందు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుళాయమ్మ తెలిపారు. మంగళవారం వైఎస్ఆర్ సభాభవనం కార్యాలయంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మరియు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమమునకు ఏపిఎస్ఐఆర్డి అబ్జర్వరు భార్గవి, గౌరవ అతిథి గా విచ్చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అంశముల మీద మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఐసిడిఎస్ సూపర్ వైజర్, వెలుగు ఏపిఎం, ఆర్ డబ్ల్యూ ఎస్, పీఆర్ అధికారులు కలిసి గ్రామ సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు యంపీడీవో కుళాయమ్మ తెలిపారు.

## కార్యాలయ వేదికగా విభేదాలు

**కడప కలెక్టరేట్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కడప జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి వర్సెస్ నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్ మధ్య విభేదాలు తలెత్తాయి ఈ విభేదాలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల జన్మదిన వేడుకల వేదిక సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జరగడంపై సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షునికి తెలపకుండా జన్మదిన వేడుకలు ఎలా నిర్వహిస్తారని అఫ్జల్ ఖాన్ ప్రశ్నించడంతో వివాదానికి దారి తీయడంతో అక్కడి నుంచి వెను దిరిగి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు. జన్మదిన వేడుకల విషయంపై అఫ్జల్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో విజయ జ్యోతికి సంబంధం లేదన్నారని మెసేజస్ స్టేట్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుంచి వస్తాయని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నగర అధ్యక్షుడి పై అధిష్టానికి ఫిర్యాదు చేస్తామని తనకు కడప కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌కు సంబంధం ఉందో లేదో అధిష్టానం తెలుస్తుందని విజయ జ్యోతి తెలపడం జరిగింది.

## పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు



**బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 17ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసమే అని ఆర్డీవో చంద్రమోహన్ అన్నారు. బ్రహ్మంగారిమఠం మండలంలో మూడమాల గ్రామపంచాయతీలో మంగళవారం నాడు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సుకు వారు హాజరయ్యారు సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అనేక ప్రాంతాల్లో భూ సమస్యలు ఉన్నట్లు గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా తమ దృష్టికి వస్తుందని వాటిని పరిష్కరించుకోసమే పంచాయతీలు వారిగా రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని ఇందులో రైతులు తమ భూమికి సంబంధించిన ఏదైనా సమస్యలు ఉంటే రాతపూర్వకంగా సమస్యను తెలియజేస్తే సంబంధిత అధికారులతో చర్చించి సమస్య ఏదైనా ఉంటే పరిష్కరించే దానికి ఈ సభలు ఉపయోగపడతాయని కనుక మండలంలో ఉన్న రైతులు అందరు కూడా ఈ రెవిన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోగలరని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్ రెడ్డి, డిప్యూటీ తహశిల్దార్ జాన్సన్, విఆర్ఓలు,రెవిన్యూ సిబ్బంది ముదుమాల గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు

## చైర్మన్, వైస్‌చైర్మన్‌లకు ఘన సన్మానం



**బద్వేలు, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

పట్టణంలోని బలిజ సేవా సంఘం కార్యాలయంలో మంగళవారం బలిజ సేవా సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నీటి సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఘనంగా సన్మానించారు. శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికలలో చిన్న తూము చైర్మన్ గా కోర్రపాటి సురేంద్ర, పెద్ద తూము వైస్ చైర్మన్ గా డివి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బలిజ సేవా సంఘం కార్యాలయంలో వారికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ మొట్టమొద టిగా బలిజ సేవా సంఘం ఏర్పడిన తర్వాత బలిజ సేవా సంఘం చేస్తున్నటు వంటి సేవలను కూటమి ప్రభుత్వ గుర్తించి అందులో భాగంగా బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి, కూటమి అభ్యర్థి రోషన్న వీరి సేవలను గుర్తించి పదవులను ఇవ్వడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నీటి సంఘం చైర్మన్ వైస్ చైర్మన్ అయిన సురేంద్ర, డి వెం కటేశ్వ ర్లు (డీ.వి)లు మాట్లాడుతూ అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కొంకుల వెంకటరమణ, ఉపాధ్యక్షులు పెరుగు వెంకటయ్య, కార్యనిర్వాక అధ్యక్షులు హనుమంత బాల నరసింహులు, నాయకులు డా. కొంకుల రాంబాబు, పెద్ది సుధాకర్, దద్దం నాగార్జున, బాసికాల శ్రీనివాసులు, చిన్నిసుబ్బారావు, పందుకాయల శీను, గనుమంతు రాజేష్, నానబాలవెంకటేశ్వర్లు, లకిడి విజయభాస్కర్ పాల్గొన్నారు.